


మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 11 | సంచిక 91 | కర్నూలు | మంగళవారం 12-05-2026

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi




# పారిశ్రామిక ప్రగతిలో సిఐఐది కీలక భూమిక

**పశ్చిమాసియా యుద్ధంతో సంక్షోభ పరిస్థితులు**
**ప్రధాని మోడీ మిషన్ దేశానికి అవసరం**
**అందరం కూడా దానిని అనుసరిస్తే మంచిది**
**సవాళ్లను అధిగమించే సమయం ఇదే**
**సిఐఐ సదస్సులో ఏపి సిఎం చంద్రబాబు**



న్యూఢిల్లీ,మే11(శ్రీచక్ర) : పారిశ్రామిక పురోగతిలో సీఐఐది కీలక పాత్ర అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో దేశం పారిశ్రామికంగా వృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. వినూత్న ఆలోచనలతో లక్ష్యాలు చేరుకోవచ్చని వివరించారు. 1990 నాటి ఆర్థిక సంస్కరణల ఫలితాలను ఇప్పుడు చూస్తున్నామని చెప్పుకొచ్చారు. సోమవారం ఢిల్లీలో జరిగిన సీఐఐ వార్షిక సదస్సులో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. ప్రధాని మోదీ సుస్థిరమైన పాలన అందిస్తున్నారని తెలిపారు. ప్రజలు ఖర్చులు తగ్గించుకోవాలని మోదీ సూచించారని అన్నారు. సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొనేందుకు కొన్ని అంశాలతో ప్రధాని మోదీ జాతీయ మిషన్‌ను ప్రకటించారు. ప్రధాని మిషన్‌ను అందరూ ముందుకు తీసుకెళ్లాలి. ఇది ప్రధాని టాస్క్ మాత్రమే కాదు, మనందరిది. సంక్షోభం నుంచి వచ్చిన సవాళ్లను అవకాశాలుగా మలుచుకోవాలి. సరైన సమయంలో సరైన నాయకుడిగా మోదీ ఉన్నారని సీఎం వ్యాఖ్యానించారు. ప్రపంచంపై పశ్చిమాసియా యుద్ధ ప్రభావం తీవ్రంగా ఉందని వెల్లడించారు. పశ్చిమాసియా యుద్ధ ప్రభావం భారత్‌పై పడకుండా కేంద్ర ప్రభుత్వం చూసిందని తెలిపారు. ప్రస్తుతం ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, సెమీ కండక్టర్లు.. క్లీన్ ఎనర్జీ యుగం నడుస్తోందని వివరించారు. వికసిత్ భారత్ దిశగా ముందుకెళ్తున్నామని చెప్పుకొచ్చారు. భారత ఆర్థికవృద్ధి వేగంగా కదులుతోందని అన్నారు. పెట్టుబడులకు స్వర్గధామం ఆంధప్రదేశ్ అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. భారత పరిశ్రమల ప్రోత్సాహానికి సీఐఐ సరైన వేదిక అని అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ, పారిశ్రామిక పురోగతిలో సీఐఐ కీలక పాత్ర పోషించిందని చెప్పారు. ప్రభుత్వాలు ఎకో సిస్టమ్‌ను మాత్రమే సృష్టిస్తాయని, ఇన్నోవేటర్లు, పారిశ్రామికవేత్తలు దీర్ఘకాల ఆర్థిక పరిపుష్టికి దోహదం చేస్తారని తెలిపారు. తనకు జాతీయ, రాష్ట్ర అజెండాలున్నాయని, వాటిని పారిశ్రామికవేత్తలు ప్రోత్సహిస్తారన్న నమ్మకం ఉందన్నారు. 1990 సంస్కరణల మాదిరిగా భారత్ మరో మైలురాయి ముంగిట ఉంది. ప్రస్తుతం ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, సెమీ కండక్టర్లు, క్లీన్ ఎనర్జీ యుగం నడుస్తోంది. ప్రతిభ, సాంకేతికత, ఆవిష్కరణలు తదుపరి గ్లోబల్ ఎకనమిక్ ఆర్డర్‌ను నిర్ధరిస్తాయి. ఆర్థిక సంస్కరణల వల్ల మనందరికీ సృజనాత్మకతతో వైవిధ్యంగా ఆలోచించే అవకాశం వచ్చింది. ఆర్థిక సంస్కరణలకు ముందు, తర్వాత ఎందరో ప్రధానులను చూశా. సరైన సమయంలో సరైన నాయకుడు మోదీ నేతృత్వం ఉండటం మన అదృష్టం. దేశంలో స్థిర ప్రభుత్వం కొనసాగుతోంది. భారత్ అన్‌స్టాపబుల్‌గా సాగుతోంది. గ్లోబల్ లీడర్‌గా ఎదుగుతుందని చంద్రబాబు తెలిపారు.

# పార్టీ కార్యకలాపాలపై దృష్టి సారించిన పవన్..

**ముఖ్య నేతలతో భేటీ అయ్యే అవకాశం..**



అమరావతి, మే 11(శ్రీచక్ర) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొద్దిరోజుల క్రితం శస్త్ర చికిత్స చేయించుకున్న సంగతి తెలిసిందే. వైద్యుల సూచన మేరకు ఆయన ప్రస్తుతం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో పూర్తి విశ్రాంతిలో ఉన్నారు. చాలా రోజుల తర్వాత పవన్ మళ్లీ పార్టీ కార్యకలాపాలపై దృష్టి సారించారు. ఈ రోజు (సోమవారం) సాయంత్రం ఆయన మంగళగిరి పార్టీ కార్యాలయానికి వెళ్లనున్నట్లు సమాచారం. సమయాన్ని బట్టి జనసేన ముఖ్య నేతలతో భేటీ అయ్యే అవకాశం ఉందని తెలుస్తోందిమంగళగిరి సీకే కన్వెన్షన్‌లో నూతనంగా ఎంపిక చేసిన జనసేన పార్టీ వివిధ కమిటీ సభ్యుల సమావేశం జరగనుంది. ఈ రోజు భేటీలో ఆ సమావేశానికి సంబంధించిన అంశాలపై పవన్ చర్చించే అవకాశ ఉంది. మంగళవారం జరగనున్న సమావేశంలో పాల్గొని.. స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీ బలోపేతంపై పవన్, నాదెండ్ల మనోహర్ పార్టీ నేతలకు దిశానిర్దేశం చేయనున్నారు. ఈ రోజు రాత్రి లోపు జనసేన రాష్ట్ర కమిటీలు, అనుబంధ విభాగాలను ప్రకటించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జనసేన నేతల్లో ఉత్కంఠ నెలకొంది. ఆదివారం హైదరాబాద్ పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ ఉప ముఖ్యమంత్రి పవన్ ఇంటికి వెళ్లారు. పవన్‌ను పరామర్శించారు. పవన్ ఆరోగ్య పరిస్థితి గురించి ప్రధాని మోదీ అడిగి తెలుసుకున్నారు. 'ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయవద్దు. ప్రజా జీవితంలో ఉన్నవారు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. మీరు ప్రజలకు మరింత విస్తృతంగా సేవలు అందించాల్సిన అవసరం ఉంది' అని పవన్ కల్యాణ్‌కు ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను మోదీ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు.

# భారతదేశ సాంకేతిక సామర్థ్యం ప్రపంచానికి చాటింది

**శాస్త్రవేత్తలు, ఇన్నోవేటర్లు చంద్రబాబు శుభాకాంక్షలు**




అమరావతి,మే11(శ్రీచక్ర) :జాతీయ సాంకేతిక దినోత్సవం సందర్భంగా శాస్త్రవేత్తలు, ఇన్నోవేటర్లు, యువ తకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. పోఖ్రాన్ విజయంతో భారతదేశ సాంకేతిక సామర్థ్యం ప్రపంచానికి చాటిందని పేర్కొన్నారు. జ్ఞానం, పరిశోధన, ఆవిష్కరణల ద్వారానే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని వ్యాఖ్యా నించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం పోస్టు పెట్టారు. భవిష్యత్తు టెక్నాలజీల కోసం ఆంధప్రదేశ్‌లో బలమైన ఎకోసిస్టమ్ నిర్మించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాష్ట్ర యువతను ప్రపంచ స్థాయి సాంకేతిక నిపుణులుగా తీర్చిదిద్దేం దుకు భారీ స్థాయిలో డీప్‌టెక్ స్కిల్లింగ్ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర యువతకు క్వాంటమ్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ వంటి అత్యాధునిక రంగాల్లో శిక్షణ అందించనున్నట్లు సీఎం చెప్పుకొచ్చారు. 2026-27 నాటికి రెండు లక్షల మందికి శిక్షణ ఇవ్వాలని తమ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని 10 లక్షల మందికి విస్తరించే ప్రణాళికను రూపొందిస్తున్నామని అన్నారు. డిజిటల్ లెర్నింగ్, ఇండస్ట్రీ ట్రైనింగ్, గ్లోబల్ సర్టిఫికేషన్లపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని వెల్లడించారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో నీలిట్, ఇన్నోవేషన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ కేంద్రంలో క్వాంటమ్ కంప్యూటింగ్, ఏఐ, సెమీకండక్టర్ టెక్నాలజీలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ విద్యా సంవత్సరం నుంచే కార్యకలాపాలు ప్రారంభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. విద్యార్థులు, పరిశోధకులకు వరల్డ్ క్లాస్ ల్యాబ్స్ అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ఎన్‌పిటెల్ జాతీయ పరీక్షల్లో ఆంధప్రదేశ్ విద్యార్థులు 4 గోల్డ్, 14 సిల్వర్ మెడల్స్ సాధించడం రాష్ట్ర ప్రతిభకు నిదర్శనమని సీఎం చంద్రబాబు ప్రశంసించారు. ఆధునిక టెక్నాలజీ కోర్సుల్లో మరింత మంది విద్యార్థులు పాల్గొని ప్రపంచ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. క్వాంటమ్ వ్యాలీ విజన్ ద్వారా భవిష్యత్ టెక్నాలజీలకు సిద్ధమయ్యే రాష్ట్రంగా ఆంధప్రదేశ్‌ను తీర్చిదిద్దుతున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ప్రపంచ స్థాయి పరిశోధన, సాంకేతిక నైపుణ్యాలు, స్టార్టప్ అవకాశాలు, ఇండస్ట్రీ కనెక్టివిటీతో ఏపీని టెక్నాలజీ హబ్‌గా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్ర యువతలో నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా ప్రపంచ మార్కెట్ అవసరాలకు తగిన మానవ వనరులను తయారు చేయాలని తమ ప్రభుత్వం కృషి చేస్తోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ప్రధాని మా ఇంటికి రావడం గొప్ప విశేషం

**మరచిపోలేని అనుభూతిని పొందాం**
**ఎక్స్ వేదికగా చంద్రబాబు, లోకేశ్ భావోద్వేగం**



అమరావతి,మే11(శ్రీచక్ర) : హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తమ నివాసానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రావడంపై ఆంధప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ భావోద్వేగంగా స్పందించారు. సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో పోస్టు చేస్తూ ప్రధాని పర్యటనను ప్రత్యేకమైన సందర్భంగా వారు అభివర్ణించారు. ప్రధాని మోదీకి జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి ఆత్మీయ స్వాగతం పలకడం గొప్ప గౌరవం గా భావిస్తున్నామని సీఎం చంద్రబ ు వ్యాఖ్యానించారు. ఈ మేరకు సీఎం సోషల్ మీడియా ఎక్స్ వేది కగా పోస్టు పెట్టారు. తమ కుటుం బం ఎప్పటికీ మర్చిపోలేని, ఒక మధుర జ్ఞాపకంగా నిలిచిపోయే సాయంత్రం ఇదని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ రోజు తమ నివాసం లో ప్రధాని మోదీకి ఆతిథ్యం ఇవ్వడం తమకు లభించిన గొప్ప గౌరవం, సంతోషమని చెప్పుకొ చ్చారు. ఆప్యాయత, అనురాగంతో ప్రధాని తమతో గడిపిన ఈ సందర్భం తమ అందరికీ ఎంతో ప్రత్యేకమని వ్యాఖ్యా ్యనించారు. తమ ఆహ్వానాన్ని మన్ని ంచి విచ్చేసినందుకు ప్రధానికి ధన్య వాదాలు తెలిపారు. అలాగే ఆంధ్ర పదేశ్ అభివృద్ధి ప్రయాణంలో మోదీ అందిస్తున్న నిరంతర ప్రోత్సాహానికి, మద్దతుకు సీఎం చంద్రబాబు కృతజ్ఞ తలు చెప్పారు. హైదరాబాద్‌లోని తమ ఇంటికి ప్రధాని మోదీని స్వాగతి ంచడం గొప్ప విశేషమని ఆంధప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. మోదీ తమ కుటుంబానికి అందించిన ఆప్యాయత, ఆశీర్వాదా లకు కృతజ్ఞతలు తెలిపారు. తమ కుటుంబంలోని మూడు తరాలు ప్రధానితో కలిసి ఉ ండటం ముఖ్యంగా గుర్తుండి పోయే మధుర జ్ఞాపకమని చెప్పుకొచ్చారు. మోదీ.. తన కుమా రుడు నారా దేవన్ష్‌ను ఆశీర్వది ంచడం నిజంగా గొప్ప అదృష్టమని తెలిపారు. ఎప్పటిలాగే, తాను దేశంపై ఆయన అచంచల మైన నిబద్ధతతో ప్రేరణ పొందానని అన్నారు. ప్రజల సేవలో మరింత కష్టపడి తాను పనిచేయ ండానికి మోదీ నుంచి స్ఫూర్తి పొందానని తెలి పారు. ఇలాంటి క్షణాలు జీవితాం తం ఎంతో గుర్తుండి పోతాయని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

# ఏపీని కరవు రహితంగా మార్చడంలో పోలవరం కీలకం: మంత్రి నిమ్మల రామానాయుడు




న్యూఢిల్లీ, మే 11: పోలవరం ప్రాజెక్ట్ 2027 జూన్ నాటికి పూర్తవుతుందని ఏపీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ ఈ ప్రాజెక్ట్‌ను జాతికి అంకితం చేయనున్నారని వెల్లడించారు. సోమవారం కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. గంటపాటు సాగిన సమావేశంలో పోలవరం ప్రాజెక్ట్ సహా రాష్ట్రంలోని వివిధ నీటిపారుదల ప్రాజెక్టులపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంపై మంత్రి నిమ్మల మీడియాతో మాట్లాడుతూ.. పీపీఏ, సీడబ్ల్యూసీ నిర్దేశించిన గడువు ప్రకారం 2027 నాటికి ప్రాజెక్ట్‌ను పూర్తి చేస్తామని కేంద్ర మంత్రి స్పష్టం చేసినట్లు చెప్పారు.ఏపీని కరవు రహిత రాష్ట్రంగా మార్చడంలో పోలవరం కీలకమని మంత్రి తెలిపారు. వైసీపీ పాలనలో పోలవరం ప్రాజెక్ట్‌ను ప్రశ్నార్థకం చేశారని విమర్శించారు. పోలవరం సివిల్ వర్క్స్, ఆర్ అండ్ ఆర్ అంశాలను కేంద్ర మంత్రికి వివరించామన్నారు. తొలి దశలో 41.15 మీటర్ల ఎత్తుకు నీటిని నిల్వ చేసేందుకు అవసరమైన నిర్మాణాలు పూర్తి చేయడంలో కేంద్రం సహకరించాలని ముఖ్యమంత్రి కోరారన్నారు. గత ఏప్రిల్ నాటికి కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తయిందని తెలిపారు.తుంగభద్ర ప్రాజెక్టు గేట్లు ప్రమాదకర స్థితిలో ఉన్నాయని, వైసీపీ పాలనలో వాటిని పట్టించుకోలేదని మంత్రి ఆరోపించారు. గత ఏడాది 19వ గేటు కొట్టుకుపోయిందని.. కొత్త గేట్ల ప్రారంభోత్సవంపై కేంద్ర మంత్రితో చర్చించామని వెల్లడించారు. గోదావరి కావేరి అనుసంధానం చేసుకుంటే అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని మంత్రి తెలిపారు. గోదావరి కావేరి ఏ విధంగా ఇంటర్ లింకింగ్ చేయాలన్న దానిపైన యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని చెప్పారు. గోదావరిలో ప్రతి సంవత్సరం సుమారు 3000 టీఎంసీల వరద నీరు వృధాగా సముద్రంలో కలుస్తోందన్నారు. ఈ మిగులు జలాలను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా తెలుగు రాష్ట్రాలకు లాభం చేకూరుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు మొదటి నుంచి చెబుతున్నారని తెలిపారు. భూగర్భ జలాలను పెంపొందించేందుకు కార్యాచరణ చేపట్టామని రామానాయుడు తెలిపారు.

# సంపాదకీయం

## నియోజకవర్గాల పెంపు

### ఎవరికి లాభం.. ఎవరికి నష్టం

ఉమ్మడి ఏపీలో 2014 వరకు 294 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. 42 లోక్ సభ స్థానాలు ఉన్నాయి. రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి 175 స్థానాలు.. తెలంగాణకు 119 స్థానాలు వెళ్లాయి. అదే సమయంలో లోక్ సభ స్థానాల అంశాన్నే తీసుకుంటే.. ఏపీకి 25 స్థానాలు.. తెలంగాణకు 17 స్థానాలు కేటాయించారు. విభజన చట్టంలో రెండు తెలుగు రాష్ట్రాల అసెంబ్లీ సీట్ల సంఖ్యను పెంచుతామని చెప్పారు. ఈ లెక్కన ఏపీ అసెంబ్లీలో ఉన్న 175 స్థానాలకు 225 స్థానాలు పెరగాలి. తెలంగాణలో.. ప్రస్తుతం 119 అసెంబ్లీ స్థానాలు 150కు పెరుగుతాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం దేశ జనాభాలో ఏపీ రాష్ట్ర వాటా 4.08 శాతం. ఆ నిష్పత్తి ప్రకారం ఏపీకి వచ్చే లోక్ సభ స్థానాలు 33 మాత్రమే.తెలుగు రాష్ట్రాల్లో పెరిగే సీట్లు ఎక్కడ పెరుగుతాయి..? తగ్గే సీట్లు ఎక్కడ తగ్గుతాయనేది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం.. జనాభా ఎక్కువగా ఉన్న పెద్ద నగరాల్లో సీట్లు పెరిగి.. గ్రామీణ ప్రాంతాల్లో తగ్గొచ్చనేది అంచనా. అలా జరిగితే.. తెలంగాణలో హైదరాబాద్, రంగారెడ్డి చుట్టుపక్కలే ఎక్కువ సీట్లు పెరిగే అవకాశం ఉంది. ఎందుకంటే తెలంగాణ జనాభా 3.60 కోట్లు కాగా.. జీహెచ్ఎంసీ జనాభానే కోటి పైగా ఉంది. కాబట్టి ఇక్కడ సీట్లు పెంచక తప్పదు. గతంలో పునర్విభజన జరిగినప్పుడు కూడా హైదరాబాద్‌లో సీట్లు పెరిగిన సంగతిని సీనియర్లు గుర్తుచేసుకుంటున్నారు..ఏతావాతా రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ నగర ప్రాంతాల్లో సీట్లు పెరిగి.. గ్రామీణ ప్రాంతాల్లో సీట్లు తగ్గుతాయనేది ప్రముఖంగా వినిపిస్తున్న మాట. అలా జరిగితే అర్బన్ ప్రాంతాల్లో పట్టున్న పార్టీలకు, నేతలకు అడ్వాంటేజ్ ఉంటుందనే వాదన వినిపిస్తోంది. తద్వారా గ్రామీణ ఓటర్ల కంటే అర్బన్ ఓటర్లను ఆకట్టుకోవటానికి పార్టీలు, నేతలు ఎక్కువ ప్రయత్నాలు చేస్తారనడంలో సందేహం అక్కర్లేదనే అభిప్రాయాలు వస్తున్నాయి. ఈ పరిణామాల్ని దృష్టిలో పెట్టుకుని ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో పార్టీలన్నీ తమ బలాబలాలు, ట్రాక్ రికార్డ్, ఓట్ల శాతం, పట్టున్న ప్రాంతాల లెక్కలు తీసే పనిలో పడ్డాయి. దాన్ని బట్టి భవిష్యత్ రాజకీయ వ్యూహం ఖరారు చేసుకునే పనిలో పడొచ్చని నేతలు భావిస్తున్నారు. పార్టీలకు మాత్రం స్వతహాగా మహిళల్లో అనుకూలత లేదు. కొన్నింటికైతే తమ తప్పు లేకుండానే ప్రత్యర్థుల చాతుర్యం కారణంగా మహిళా వ్యతిరేకులనే ముద్ర పడిపోయింది. ఇప్పటికిప్పుడు ఆ ముద్ర చెరిపేసుకోవడం కుదురుతుందా అనేది కొత్త టెన్షన్. ప్రస్తుతం మహిళా రిజర్వేషన్లు అమలు కాకుండానే.. ఎన్నికల్లో గెలుపోటములకు మహిళా ఓట్లే కీలకంగా మారుతున్నాయి. ఇటీవలే జరిగిన బీహార్ ఎన్నికల్లో నారీశక్తి ఘనంగా పనిచేసింది. 2029 ఎన్నికల నాటికి ఈ సంఖ్య కనీసం 9కి చేరనుంది. గత ఎన్నికల్లో ప్రధాన పార్టీలు మహిళలకు తక్కువ టికెట్లు కేటాయించినప్పటికీ.. భవిష్యత్తులో ప్రతి పార్టీ కచ్చితంగా 9 మంది మహిళా అభ్యర్థులను బరిలోకి దించాల్సి ఉంటుంది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఖమ్మం, కరీంనగర్ వంటి జిల్లాల్లో మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. ఈ మార్పులు మహిళల గొంతు పార్లమెంటులో మరింత బలంగా వినిపించడానికి దోహదపడతాయని అంటున్నారు. నియోజకవర్గాల పునర్విభజనలో అసెంబ్లీ నియోజకవర్గాల సరిహద్దుల ఆధారంగా లోక్‌సభ స్థానాలను పునర్విభజించాలన్న నిబంధన పెట్టారు. ఈ లెక్కన ముందు అసెంబ్లీ నియోజకవర్గాలను ఏర్పాటు చేస్తారు. 2011 జనాభా లెక్కల ఆధారంగా చేస్తే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 27,41,239 మంది జనాభా ఉన్నారు. ప్రాథమికంగా అందుతున్న సమాచారం, జరుగుతున్న ప్రచారం మేరకు ప్రతి 2లక్షల జనాభాకు ఒక సీటు పెరిగే అవకాశం ఉంది. ఇక లోక్‌సభ స్థానాలు 17 నుంచి 26 లేదా 27 అయ్యే అవకాశాలున్నాయి. జనాభా లెక్కల ఆధారంగా ఏర్పాటు చేస్తే అత్యధిక జనాభా ఉన్న హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలోనే ఎక్కువ ఎంపీ సీట్లు పెరుగుతాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రస్తుతం 10 అసెంబ్లీ స్థానాలు, పునర్విభజన అనంతరం 14 లేదా 15 అయ్యే అకాశాలున్నాయి. వీటిలో 33 శాతం కనిష్ఠంగా 4 నుంచి గరిష్ఠంగా 5 స్థానాలు మహిళలకు కేటాయిస్తారు. ఎస్సీ, ఎస్టీ స్థానాలను కలుపుకొనే మహిళల రిజర్వేషన్ కల్పిస్తారు. అంటే రిజర్వేషన్ పురుషులు, మహిళలు అని మారుతూ ఉంటుంది. దీంతో రాజకీయంగా కొత్త వారికి అవకాశాలు వస్తాయి. పురుషులతోపాటు మహిళలు అవకాశాలు అందిపుచ్చుకొనే వీలు ఉంటుంది. ఇక కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ వచ్చే ఎన్నికల నాటికి అధికారాన్ని అందుకోవాలని తెగతాపత్రయ పడుతోంది. ఇలాంటి సమయంలో నియోజకవర్గాల పునర్విబజనను అనుకూలంగా మార్చుకోవాలని కాంగ్రెస్, బీజేపీ పోటా పోటీగా వ్యవహరించే పరిస్థితి కనిపిస్తోందని అంటున్నారు. కానీ రాష్ట్రంలో తమకు ఉన్న సంస్థాగత బలం.. ఉపయోగపడు తుందనేది బీఆర్ఎస్ లెక్కగా ఉంది. తెలంగాణలో ప్రస్తుతం 17 పార్లమెంటు నియోజకవర్గాలు ఉండగా, కాంగ్రెస్, బీజేపీ 2024 ఎన్నికల్లో ఎనిమిది స్థానాలు చొప్పున గెలుచుకున్నాయి. 1971 జనాభా లెక్కల ప్రకారం 1972లో నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. ఆ తర్వాత? నియోజకవర్గాల సంఖ్య పెరగలేదు. కానీ? కొన్ని పరిధులు, పేర్ల మార్పుతో 2009లో ఎన్నికలు జరిగాయి.

## 6 కోట్ల రూపాయల ఖర్చుతో రైతు బజార్ విస్తరణకు భూమి పూజ

**150 మంది రైతులకు లబ్ధి**

**కర్నూలు స్మార్ట్ సిటీగా మార్చడానికి నిరంతర కృషి పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి. జి.భరత్ గుప్త**

**కర్నూలు అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తి పాటి నాగరాజు**

కర్నూలు , మే 11 (శ్రీచక్ర): కర్నూలు ను స్మార్ట్ సిటీగా మార్చడానికి నిరంతర కృషి చేస్తున్నామని రైతు బజార్ విస్తరణ భూమి పూజ సందర్భంగా పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి. జి.భరత్ గుప్త పేర్కొన్నారు. సోమవారం ఉదయం కర్నూలు పట్టణ సి - క్యాంపు రైతు బజార్ వెనుక పరిశ్రమలు , వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి. జి.భరత్ గుప్త , కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు తో కలిసి రైతు బజార్ విస్తరణ కొరకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... కర్నూలు ను స్మార్ట్ సిటీగా మార్చడానికి అన్ని చర్యలు తీసుకుంటూ ఉన్నామని , అందులో భాగంగా సి - క్యాంపులో ఇప్పుడు ఉన్న రైతు బజార్ ను 150 మంది రైతులకు లబ్ధి చేకూర్చే విధంగా ఆరు కోట్ల రూపాయలతో విస్తరణ కార్యక్రమం మొదలు పెట్టామని తెలిపారు. ఇందులో రైతులకు అవసరమైన నీరు స్ప్రింక్లింగ్ సిస్టం , డ్రిప్ సిస్టం , పార్కింగ్ సౌకర్యం మరియు రెండు ఫ్లోర్ లతో రైతు బజార్ నిర్మాణం చేయడం జరుగుతుందని , ఈ నిర్మాణ పనులు 9 నెలల లోపు పూర్తి అయ్యేలాగా కాంట్రాక్టర్ ను ఆదేశించడం జరిగిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ రైతు బజార్ ను సందర్శించారని తెలిపారు. 1999 లో తను ఏర్పాటు చేసిన , తనకి ఇష్టమైన రైతు బజార్ ను సందర్శించిన సందర్భంగా రైతులతో మాట్లాడిన తరువాత దీని విస్తరణకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఆ హామీ ఇప్పుడు నెరవేర్చడం జరుగుతుంది మంత్రి తెలిపారు. రైతు బజార్ నిర్మాణం పూర్తి చేసిన వెంటనే ముఖ్యమంత్రి డ్రీమ్ ప్రాజెక్ట్ , పేద ప్రజలకు అత్యంత అవసరమైన మరియు కేవలం 15 రూపాయలకే మూడు పూటల కడుపునిండా భోజనం పెట్టె అన్న క్యాంటీన్ ను కూడా ఏర్పాటు చేస్తామని మంత్రి తెలియజేశారు. అలాగే కర్నూలు బి - క్యాంపులో హైకోర్టు బెంచ్ మరియు అదునాతనమైన కలెక్టర్ కార్యాలయాన్ని నిర్మించే చర్యలు కూడా చేపడుతున్నామని మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను తెలిపారు. ఈ సందర్భంగా కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ మంత్రి టి.జి.భరత్ ఆధ్వర్యంలో కర్నూలు లో ప్రతి వారము ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతూ ఉందని అందులో భాగంగా ఈ రోజు 6 కోట్ల రూపాయలతో రైతు బజారు విస్తరణ కార్యక్రమం కొరకు భూమి పూజ నిర్వహించడం జరిగిందని తెలిపారు. బి - క్యాంప్ లో హైకోర్టు బెంచ్ మరియు నూతన కలెక్టరేట్ నిర్మాణాలు జరుగుతాయని తెలిపారు. కర్నూలుకు ఉన్న సమస్యలు కర్నూలు మెడికల్ కాలేజ్ రోడ్డు విస్తరణ , స్పోర్ట్స్ హాస్టల్ తిరుపతికి వెళ్లకుండా



ఇక్కడే ఉంచటం మరియు రైతు బజార్ దగ్గర ట్రాఫిక్ సమస్య పరిష్కరించి రైతు బజార్ విస్తరణ చేయటం మొదలగునవని చేశాం అని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో మంత్రి టి. జి. భరత్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నవని పార్లమెంటు సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు , మార్కెట్ యార్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ నారాయణ మూర్తి , కర్నూలు మార్కెట్ యార్డ్ సెక్రటరీ జయలక్ష్మి , మార్కెట్ యార్డ్ చైర్మన్ గోల్కొండ అజమత్ బీ , వైస్ చైర్మన్ శేషగిరి , ఇంజనీర్ రఘురామ రెడ్డి , స్థానిక నాయకులు స్వామి రెడ్డి , గున్నా మార్క్ , రైతు బజార్ ఎస్టేట్ అధికారి మొదలగువారు పాల్గొన్నారు.

## భూపనపాడుకు భరోసాగా నిలిచిన జిల్లా కలెక్టర్

**30 ఏళ్ల సమస్యలకు ఆరు నెలల్లో శాశ్వత పరిష్కారం**

**"భూపనపాడు ఆడపడుచు"గా కలెక్టర్ రాజకుమారికి గ్రామస్థుల ఘన సన్మానం**




నంద్యాల, మే 11 (శ్రీచక్ర): ప్రజా సమస్యలను కేవలం ఫైళ్లకే పరిమితం చేయకుండా, క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిష్కారం చూపితే గ్రామాల రూపురేఖలు ఎలా మారుతాయో భూపనపాడు గ్రామం నేటి పరిస్థితి ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తోందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో పాణ్యం మండలం భూపనపాడు గ్రామ ప్రజలు తమ గ్రామ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించినందుకు కృతజ్ఞతగా జిల్లా కలెక్టర్ రాజకుమారిని ఘనంగా సన్మానించారు. గ్రామ పెద్దలు, మహిళలు, యువత కలిసి గజమాలలు, పసుపు-కుంకుమలతో ఆమెకు సత్కారం నిర్వహించారు. ప్రేమాభిమానాల సూచకంగా కలెక్టర్‌ను "భూపనపాడు ఆడపడుచు"గా అభివర్ణించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ, దశాబ్దాలుగా మౌలిక వసతుల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న భూపనపాడు బీసీ కాలనీకి జిల్లా కలెక్టర్ చొరవతో కొత్త జీవం లభించిందన్నారు. గత 30 ఏళ్లుగా కాలనీలో సరైన రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ లేక తీవ్ర ఇబ్బందులు పడేవారమని తెలిపారు. ప్రతి వర్షాకాలంలో మోకాళ్ల లోతు వరకు నీరు నిలిచిపోవడంతో విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేందుకు ట్రాక్టర్లు, ఎడ్లబండ్లను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొనేదని వివరించారు. గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి స్వయంగా గ్రామాన్ని సందర్శించి, వర్షంలోనే కాలనీ వీధులన్నీ తిరిగి పరిస్థితిని పరిశీలించారని తెలిపారు. ప్రజల ఇబ్బందులను ప్రత్యక్షంగా గమనించిన ఆమె వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి సీసీ రోడ్లు, సమగ్ర డ్రైనేజీ నిర్మాణ పనులను మంజూరు చేయించారని పేర్కొన్నారు. ఆమె ప్రత్యేక చొరవతో కేవలం ఆరు నెలల్లోనే పనులు పూర్తై గ్రామం పూర్తిగా మారిపోయిందని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రస్తుతం వర్షం కురిసినా నీరు నిల్వ లేకుండా డ్రైనేజీ ద్వారా సాఫీగా వెళ్లిపోతోందని, ఆధునిక సదుపాయాలతో కూడిన రహదారులు అందుబాటులోకి రావడంతో గ్రామ ప్రజల జీవన పరిస్థితులు మెరుగుపడ్డాయని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ఈ విజయం ఒక్కరి కృషి ఫలితం కాదని, ఇంజనీరింగ్ శాఖతో పాటు అన్ని విభాగాల అధికారుల సమిష్టి కృషివల్లే సాధ్యమైందన్నారు. గ్రామ ప్రజలు వ్యక్తిగత ప్రయోజనాల కంటే గ్రామ అభివృద్ధి, ఉమ్మడి సమస్యల పరిష్కారానికి ఏకమై కృషి చేయడం తనను ఎంతో ఆకట్టుకుందని చెప్పారు. తక్కువ సమయంలో నాణ్యతతో పనులు పూర్తి చేసిన అధికారులను ఆమె అభినందించారు. తమపై చూపిన ప్రేమాభిమానాలకు భూపనపాడు గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సమస్యలపై వెంటనే స్పందిస్తూ అభివృద్ధిని క్షేత్రస్థాయికి తీసుకెళ్తున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి సేవలను గ్రామస్థులు కొనియాడారు. ఇలాంటి అధికారులు జిల్లాకు గర్వకారణమని వారు పేర్కొన్నారు.

## కారుణ్య నియామకాల కింద వివిధ శాఖల్లో 21 మందికి జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలు

**నియామక ఉత్తర్వులు అందజేసిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**




కర్నూలు, మే 11 (శ్రీచక్ర): కారుణ్య నియామకాల కింద వివిధ శాఖల్లో 21 మందికి జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలు ఇస్తూ జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అభ్యర్థులకు నియామక ఉత్తర్వులు అందచేశారు. సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరి యంలో కారుణ్య నియామకం కింద ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు కలెక్టర్ నియామక ఉత్తర్వులను అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉద్యోగాలు పొందిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, జీవితంలో ఉన్నత స్థాయికిఎదగాలని కలెక్టర్ సూచించారు. ఉద్యోగ విధులను బాధ్యతయుతంగా నిర్వర్తించి ప్రజలకు మంచి చేయాలన్నారు. ఎటువంటి అవినీతికి పాల్గొనకుండా సక్రమంగా బాధ్యతలు నిర్వర్తించాలన్నారు. విధి నిర్వహణలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా నేర్చుకోవాలని,కష్టపడితే భవిష్యత్తులోమండల, డివిజన్ మరియు జిల్లా స్థాయి అధికారులుగా ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ, చొరవ చూపడం వల్ల తమకు ఉద్యోగ నియామకం జరిగిందని అభ్యర్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఇంచార్జి డిఆర్ఓ చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సునీత, రామసుబ్బయ్య, సెక్షన్ సిబ్బంది సన, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వ ప్రమాద బీమా మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల రూపాయల ధృవపత్రాలను అందజేసిన ఎమ్మెల్యే బీవీ. జై నాగేశ్వర్ రెడ్డి,





ఎమ్మిగనూరు, మే, 11 (శ్రీ చక్ర):-తెలుగుదేశం పార్టీ సామాన్య ప్రజలకు భరోసా కల్పించే పార్టీ అని ఎమ్మెల్యే బీవీ.తెలిపారు.ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఎమ్మిగనూరు మండలం బనవాసి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త మాల ఎర్రన్న, అలాగే గోనేగండ్ల మండలం బి. అగ్రహారం గ్రామానికి చెందిన పి. చాంద్ భాషా గార్ల నామినీలు మాల మారెమ్మ కి మరియు పి. చాకినా బీకి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా నిధులు మంజూరయ్యాయి. బీమా కంపెనీ ద్వారా వారి బ్యాంకు ఖాతాల్లో రూ. 5 లక్షల రూపాయలు చొప్పున జమయ్యాయి.ఈ రోజు ఎమ్మెల్యే బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి మృతుల కుటుంబ సభ్యులకు నారా లోకేష్ సంఘీభావ సందేశ పత్రం మరియు బ్యాంకు నగదు జమ ధృవపత్రాలను వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తల సంక్షేమం పట్ల తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. సకాలంలో పార్టీ అధిష్ఠానానికి అవసరమైన వివరాలు పంపించడంతో ఈ ప్రమాద బీమా నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. అలాగే కార్యకర్తల కుటుంబాలకు ఈ బీమా నిధులు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, విద్యా మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కి ఎమ్మెల్యే హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్, ప్రజాప్రతినిధులు, టీడీపీ మండల కమిటీ సభ్యులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## నేడు హనుమాన్ జయంతిని జయప్రదం చేయండి.. -గంగపుత్ర సంఘం పిలుపు..



మంత్రాలయం, మే11, (శ్రీచక్ర) :నేడు మంత్రాలయంలో జరుగు హనుమాన్ జయంతి వేడుకలను గ్రామ ప్రజలు, భక్తులు జయప్రదం చేయాలని గంగపుత్ర సంఘం పెద్దలు, కుల బంధువులు సోమవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నేడు (మంగళవారం) శ్రీ కోండాపురం ఆంజనేయస్వామి దగ్గర జరిగే అనుమాన్ జయంతి సందర్భంగా మంత్రాలయం పాత ఊరు శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం నుండి శ్రీ కొండాపురం ఆంజనేయస్వామి దేవాలయం వరకు పల్లకిలో ఊరేగింపు ఉంటుంది. ఉదయం ఎనిమిది గంటలకు ఉరేగింపు కార్యక్రమం ప్రారంభం అవుతుంది . శ్రీ కొండాపురం ఆంజనేయస్వామి దేవాలయం నందు మంగళ హారతి ఉంటుంది. అనంతరం పన్నెండు గంటలకు నుండి భోజన కార్యక్రమం లో పాల్గొనాలని తెలియుజేస్తూ ఈ దైవ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, భక్తులు హాజరై హనుమాన్ జయంతి వేడుకలను దిగ్విజయం చేయగలరని కోరారు.

## జనరద్దీ ప్రాంతాల్లో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి: నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



కర్నూలు, మే 11 (శ్రీచక్ర): నగరంలో జనరద్దీ ఎక్కువగా ఉండే రైతు బజార్లు, మార్కెట్ యార్డులు, పూల బజార్ వంటి ప్రాంతాల్లో పరిశుభ్రతపై శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశించారు. సోమవారం ఆయన కొండారెడ్డి బురుజు సమీపంలోని పూల బజార్, సి. క్యాంపు రైతు బజార్, వినాయక ఘాట్ వద్ద కే.సీ. కెనాల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో నిత్యం జనరద్దీ ఉండే ప్రజా సమూహ ప్రాంతాల్లో పరిశుభ్రత పనులపై తప్పనిసరిగా ప్రత్యేక దృష్టి సారించాలని, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని గార్బేజ్ పాయింట్లు లేకుండా చూడాలన్నారు. ప్రతిరోజూ ఉదయం సందర్శించి, ప్రత్యేక సిబ్బందిని నియమించి విధులు కేటాయించాలని సూచించారు. కొత్తగా కొనుగోలు చేసిన ట్రాక్టర్ ట్రాలీలలోనే వ్యర్థాలను వేసేలా నిర్వాహకులకు, వ్యాపారస్తులకు చైతన్యం కల్పించాలని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లోని అన్న క్యాంటీన్‌ను అకస్మిక తనిఖీ చేశారు. స్వచ్ఛత పనుల విషయంలో ప్రభుత్వ ఆదేశాల అమలులో నిర్లక్ష్యంగా ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు. స్వచ్ఛత పట్ల సిరియస్ లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు రమేష్, జిలానీ, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎ, బి, సి. క్యాంపు క్వార్టర్లో అనధికారికంగా నివసిస్తున్న వారిని ఖాళీ చేయించేందుకు చర్యలు చేపట్టండి

**రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా×ఎ, బి, సి. క్యాంపు క్వార్టర్లో అనధికారికంగా నివాసముంటున్న వారు ఈ నెల 25 వ తేదీ లోపు ఖాళీ చేయాలి×జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**




కర్నూలు,మే 11 (శ్రీచక్ర): కర్నూలు నగరంలోని ఎ, బి, సి. క్యాంపు క్వార్టర్లో అనధికారి కంగా నివాసముంటున్న వారిని ఖాళీ చేయించేందుకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లతో కలిసిఆర్ అండ్ బి, మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులతో మంత్రి సమీక్షిం చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏ బి సి క్యాంపుల్లో హైకోర్ట్ బెంచ్ ఏర్పాటుకు వీలుగా అనధికారికంగా నివాసముంటున్న వారిని ఖాళీ చేయించేం దుకు చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. ఎ, బి, సి. క్యాంపు క్వార్టర్లో అనధికారికంగా నివాసముం టున్న వారు ఈ నెల 25 వ తేదీ లోపు ఖాళీ చేయాలి. నగరంలోని ఎ, బి, సి. క్యాంపు క్వార్టర్లో అనధికారికంగా నివాసముంటున్న వారు ఈ నెల 25 వ తేదీ లోపు ఖాళీ చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ,ఆర్ అండ్ బి ఈఈ సునీల్ రెడ్డి, కర్నూలు అర్బన్ తహసిల్దార్ రవి, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు, కర్నూలు రూరల్ తహసిల్దార్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వ్యవసాయ పనిముట్లు కు దరఖాస్తు చేసుకోండి.. -వ్యవసాయాధికారి జీరాగణేష్

మంత్రాలయం , మే 11,(శ్రీచక్ర) : మంత్రాలయం మండలంలోని రైతులు వ్యవసాయ పనిముట్లు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని వెంటనే రైతులు రైతు సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి జీరాగణేష్ పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరులకు తెలిపిన వివరాల మేరకు, రైతులు ఈనెల 19 లోపు రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ పనిముట్లకు దరఖాస్తుల సమర్పించాలని , 20 నుంచి 22వ తేదీ వరకు రైతులు మార్పులు చేర్పులు ప్రక్రియ ఉంటాయని 23వ తేదీ నుంచి 25 తేదీ వరకు లాటరీ ప్రక్రియ ద్వారా దరఖాస్తుదారులను జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఆమోదంతో లాటరీ ద్వారా దరఖస్తుదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఎంపికైన రైతులకు ఈ నెల 26 నుంచి జూన్ 2 తేది వరకు రైతులకు నానో సబ్సిడీ పోర్షన్ కట్టడానికి అవకాశం కల్పిస్తారని , మే 26 నుంచి జూన్ 26 తేది వరకు రైతులకు యంత్ర పరికరాలు అందించడం జరుగుతుందన్నారు. సన్నకారు , ఎస్సీ ,ఎస్టీ రైతులు 50 శాతం సబ్సిడీ , జనరల్ కేటగిరీ రైతులకు 40 శాతం సబ్సిడీ వ్యవసాయ పనిముట్లు ఇవ్వడానికి అనుమతి వచ్చిందన్నారు. ఎంపికై రైతులకు అందజేసే యంత్ర పరికరాలు ట్రాక్టర్ పరికరాలు విత్తడం ,నాటడం , మరియు ట్రాక్టర్లు , మినీ ట్రాక్టర్లు ( 40 హెచ్ పి లోపు) పవర్ టిల్లర్లు , హెర్వేస్టింగ్ , నూర్పిడి , తదితర యంత్రాలు అందుబాటులో ఉన్నాయన్నారు.



## కర్నూల్ లో క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత : మంత్రి టీజీ భరత్ గుప్తా





కర్నూలు స్పోర్ట్స్, మే 11 (శ్రీచక్ర) : కర్నూలు జిల్లాలో క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, కర్నూలు స్టేడియాన్ని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని మంత్రి టీజీ భరత్ గుప్తా పేర్కొన్నారు. సోమవారం సమ్మర్ కోచింగ్ క్యాంపులను ఎంపీ బస్తీపాటి నాగరాజు, శాప్ చైర్మన్ రవి నాయుడు, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ ఎండి భరణి తో కలిసి మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ గుప్తా మాట్లాడుతూ శాయి స్పోర్ట్స్ హాస్టల్ ను కర్నూలు లోనే కొనసాగిస్తామని రూ.15 లక్షల సొంత నిధులతో మరమ్మతులను ఇప్పటికే ప్రారంభించామని తెలిపారు. యువత ప్రతి రోజూ వ్యాయామం, క్రీడల్లో పాల్గొనాలని, క్రీడలను కెరీర్‌గా ఎంచుకోవాలని సూచించారు. క్రీడాకారుల సంక్షేమానికి టీజీవి ఫ్యామిలీ ముందుంటుందని అన్నారు. దశాబ్ద కాలంగా క్రీడాకారుల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు తమ కుటుంబమే ఉండి ప్రోత్సహిస్తుందని గుర్తు చేశారు. అనంతరం కర్నూలు ఎంపీ నాగరాజు మాట్లాడుతూ స్టేడియం అభివృద్ధికి ఎంపీ నిధుల నుంచి రూ.15 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. జిల్లా క్రీడాకారులు క్రమశిక్షణతో క్రీడల్లో పాల్గొని మేటి క్రీడాకారులుగా రాణించి దేశానికి సేవలందించాలని ఆకాంక్షించారు. శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ జిల్లాలో 50 సమ్మర్ క్యాంపులు, నగరంలో 25 క్రీడా శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. శాప్ తరపున క్రీడాకారులకు డైట్, క్రీడా పరికరాలు ఉచితంగా అందిస్తున్నామని వెల్లడించారు. శాప్ వీసీ అండ్ ఎండీ భరణి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను సెల్ ఫోన్ లకు దూరంగా ఉంచి క్రీడా సాధన వైపు అడుగులు వేసేలా ప్రోత్సహించాలని సూచించారు. ఆరోగ్యం కోసం ప్రతిరోజు తమకు నచ్చిన క్రీడల్లో సాధన చేయాలని సూచించారు. అనంతరం కోచ్ లకు క్రీడా పరికరాలు అందజేశారు. వివిధ క్రీడా సంఘాల ప్రతినిధుల నుండి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సెట్కూర్ సీఈవో డాక్టర్ వేణుగోపాల్, డీఎస్‌డీవో భూపతి రావు, శాయి హాస్టల్ ఇన్‌చార్జి కార్తికేయన్, క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ అనుమతులు ఇక మరింత సులభం

**ఏపీడీపీఎంఎస్ 2.0తో వేగవంతమైన సేవలు**
**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**





కర్నూలు, మే 11 (శ్రీచక్ర): భవన నిర్మాణాలు, లేఅవుట్లకు సంబంధించిన అనుమతుల ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం మరింత సులభతరం చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. సోమవారం స్థానిక ఎస్‌బీఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ఉమ్మడి కర్నూలు, అనంతపురం జిల్లాలకు చెందిన పురపాలక, నగరపాలక సంస్థల ప్రణాళికా సిబ్బంది, లైసెన్స్ టెక్నికల్ పర్సన్లకు ఏపీ పట్టణాభివృద్ధి శాఖ ప్రవేశపెట్టిన ఏపీడీపీఎంఎస్ 2.0 ఆన్లైన్ విధానంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఏపీడీపీఎంఎస్ సాఫ్ట్‌టెక్ డైరెక్టర్ సంధ్యా, ప్రసాద్, సంజయ్ బృందం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కొత్త విధానంలోని ముఖ్యాంశాలను విపులంగా వివరించారు. తాజా ఆన్లైన్ విధానం ద్వారా ఇళ్లు, అపార్ట్మెంట్లు, వాణిజ్య భవనాల నిర్మాణాలకు సంబంధించిన అనుమతులను సులభంగా దరఖాస్తు చేసి, వేగంగా పొందవచ్చని తెలిపారు. అలాగే భూములను ప్లాట్లుగా విభజించి విక్రయించేందుకు అవసరమైన లేఅవుట్ అనుమతులను కూడా ఆన్లైన్ ద్వారానే పొందే విధంగా వ్యవస్థను రూపొందించినట్లు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఏపీడీపీఎంఎస్ 2.0 ద్వారా నిర్మాణ, లేఅవుట్ అనుమతుల జారీ ప్రక్రియ మరింత పారదర్శకంగా, వేగవంతంగా మారిందన్నారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, ఆన్లైన్ ద్వారానే దరఖాస్తు నుంచి అనుమతి వరకు అన్ని సేవలను పొందవచ్చన్నారు. ఈ విధానం ద్వారా సమయం ఆదా కావడంతో పాటు సేవల నాణ్యత కూడా మెరుగుపడుతుందన్నారు.కార్యక్రమంలో అనంతపురం ప్రాంతీయ సంచాలకులు కెఎండీ ఇసాక్, ఇంచార్జి సిటీ ప్లానర్ వై.వి. వెంకటరమణ, కుడా పీఓలు బి. విజయ్ భాస్కర్, యూ. మోహన్ కుమార్, ఏపీడీపీఎంఎస్ సాఫ్ట్‌టెక్ డైరెక్టర్ సంధ్యా, క్రెడాయ్ చైర్మన్ గోరంట్ల రమణ, క్రెడాయ్ అధ్యక్షుడు జె. సురేష్ కుమార్, లెస్సా చైర్మన్ మురళీ మోహన్ రావు, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల హౌస్ సైట్లకు న్యాయం చేయాలి

**మంత్రి టీజీ భరత్‌ను కలిసిన మహేష్,**
**హరినాథ్ రెడ్డి, సాయికుమార్ నాయుడు**
**హైకోర్టు ఉత్తర్వులు అమలు చేయాలని వినతి**
**జర్నలిస్టుల సంఘం తరపున మహేష్ బృందం పోరాటం**
**ఐజఅం ఆమోదించిన లేఅవుట్‌కు మౌలిక వసతులు కల్పించండి**
**కలెక్టర్ సిరి, జేసీ నూర్ కమల్‌కు సంఘం విజ్ఞప్తి**
**19 నెలల విచారణ తర్వాత ఆమోదం**
**ఇప్పటికైనా న్యాయం చేయాలని మహేష్ వినతి**






కర్నూలు(శ్రీచక్ర) కర్నూలు జిల్లా జర్నలిస్టుల పరస్పర సహకార గృహ నిర్మాణ సహకార సంఘానికి చెందిన హౌస్ సైట్ల రద్దు ఉత్తర్వులను ఉపసంహరించుకోవడంతో పాటు హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను వెంటనే అమలు చేయాలని సంఘం నాయకులు రాష్ట్ర పరిశ్రమలు, ఆహార ప్రాసెసింగ్ మరియు వాణిజ్య శాఖ మంత్రి టీజీ భరత్‌ను కోరారు. ఈ మేరకు సంఘం ప్రతినిధులు సమగ్ర వినతిపత్రాన్ని మంత్రికి సమర్పించారు.సంఘం ప్రధాన కార్యదర్శి పి. మహేష్, జాయింట్ సెక్రటరీ ఎం. సాయికుమార్ నాయుడు, హరినాథ్ రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు మంత్రి టీజీ భరత్‌తో పాటు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, జాయింట్ కలెక్టర్ నూర్ కమల్‌ను కలిసి సమస్యను పూర్తిస్థాయిలో వివరించారు. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు, ఐజఅం ఆమోదాలు, రెగ్యులరైజేషన్ ప్రక్రియకు సంబంధించిన పత్రాలను కూడా వారికి అందజేశారు .15.44 ఎకరాల భూమి విక్రయం2009లో ప్రభుత్వం కర్నూలు రూరల్ మండలం దిన్నెదేవరపాడు గ్రామ పరిధిలోని సర్వే నెం.478లో 15.44 ఎకరాల భూమిని కర్నూలు జిల్లా జర్నలిస్టుల పరస్పర సహకార గృహ నిర్మాణ సహకార సంఘానికి విక్రయించిన విషయాన్ని సంఘం నాయకులు గుర్తు చేశారు. ఈ భూమిని జర్నలిస్టుల గృహ నిర్మాణ అవసరాల కోసం ప్రభుత్వం చట్టబద్ధంగా కేటాయించిందని పేర్కొన్నారు.అయితే అనంతరం అప్పటి జిల్లా కలెక్టర్ RCE1/1091/2022 తేదీ 18-08-2022 ప్రకారం గృహ స్థలాలను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో జర్నలిస్టులు తీవ్ర ఆందోళనకు గురయ్యారని తెలిపారు.× హైకోర్టులో పోరాటంఈ రద్దు ఉత్తర్వులను సవాలు చేస్తూ జర్నలిస్టులు WP నెం.29260/2022 మరియు WP నెం.30302/2022 కేసులను ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో దాఖలు చేసినట్లు వివరించారు. మొదటి పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు 13-09-2022న మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసి కలెక్టర్ ఉత్తర్వులను నిలిపివేసిందని తెలిపారు. అదే విధంగా రెండో పిటిషన్‌లో కూడా 26-09-2022న సమాన ఉత్తర్వులు వెలువడ్డాయని పేర్కొన్నారు.ఇది జర్నలిస్టుల సంఘం వాదనలకు న్యాయపరమైన బలం చేకూర్చిందని సంఘం నాయకులు వివరించారు.ఐజఅం ఆమోదంతో బలమైన ఆధారాలుఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జి.ఓ.ఎంఎస్ నెం.10, మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ తేదీ 08-01-2020 ద్వారా అనధికార లేఅవుట్లలోని వ్యక్తిగత ప్లాట్ల క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించిందని తెలిపారు. ఆ అవకాశాన్ని వినియోగించుకుని సంఘానికి చెందిన ఏడుగురు జర్నలిస్టులు 2020 డిసెంబర్‌లో కర్నూలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వద్ద దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. అనంతరం ఐజఅం 2022 సెప్టెంబర్ 22న ఏడుగురు జర్నలిస్టుల వ్యక్తిగత ప్లాట్లను క్రమబద్ధీకరించిందని తెలిపారు.దీర్ఘకాలంగా 19 నెలలపాటు విచారణ జరిపిన తర్వాత మొత్తం లేఅవుట్‌కు IPLP 2020/DTCP-KUDA/DINN/000085 నంబరుతో ఆమోదం లభించడం తమ వాదనలకు మరింత బలం చేకూర్చిందన్నారు. మౌలిక వసతుల కల్పనపై విజ్ఞప్తిహైకోర్టు ఉత్తర్వులు అమలులో ఉన్న నేపథ్యంలో జర్నలిస్టుల కాలనీలో తాగునీరు, రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ సరఫరా వంటి ప్రాథమిక సదుపాయాలు కల్పించాలని సంఘం నాయకులు కోరారు. అలాగే ఈ భూమికి సంబంధించిన రికార్డులను రెవెన్యూ, స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ శాఖల్లో అధికారికంగా "జర్నలిస్టుల హౌస్ సైట్లు"గా నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు.×నాయకుల పాత్రపై ప్రశంసలుజర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం ప్రధాన కార్యదర్శి పి. మహేష్ నిరంతరం కృషి చేస్తున్నారని సంఘ సభ్యులు పేర్కొన్నారు. జాయింట్ సెక్రటరీ ఎం. సాయికుమార్ నాయుడు, హరినాథ్ రెడ్డి సమస్య పరిష్కారానికి అధికారులను కలిసి చట్టపరమైన అంశాలను వివరించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. సమస్యను సానుకూలంగా పరిశీలించి న్యాయం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని మంత్రి టీజీ భరత్ హామీ ఇచ్చినట్లు సంఘం ప్రతినిధులు వెల్లడించారు.

## ఇతర రాష్ట్రాల కార్మికుల వివరాలను పోలీసు స్టేషన్ లో ఇవ్వాలి -మంత్రాలయం సిఐ దస్తగిరిబాబు

మంత్రాలయం , మే 11,(శ్రీచక్ర) : ఇతర రాష్ట్రాల నుంచి పని కోసం వచ్చినార్మికుల వివరాలను కాంట్రాక్టర్లు , హోటల్ , లాడ్జి , వసతి గృహ యాజమానులు వారి వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్లో ఇవ్వాలని మంత్రాలయం సిఐ దస్తగిరి బాబు ఆదేశించారు. సోమవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపిన వివరాల ప్రకారం.. ఇటీవల కాలంలో ఇతర రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుంచి గుర్తు తెలియని వ్యక్తులు కార్మికుల పేరుతో వచ్చి అనుమానాస్పద కార్యకలాపాలకు పాల్పడం ,ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ మరియు నేరాల నివారణ దృష్ట్యా కార్మికులను పనిలో చేర్చుకునేటప్పుడు వారి పూర్తి వివరాలు సేకరించి సంబంధిత పోలీస్ స్టేషన్ వద్ద నమోదు చేయించడం ప్రతి యజమాని, కాంట్రాక్టర్ మరియు బాధ్యులైన వ్యక్తుల చట్టబద్ధమైన బాధ్యతగా భావించాలన్నారు. వివిధ రాష్ట్రాల నుండి అనేక మంది కార్మికులు వచ్చి భవన నిర్మాణ పనులు, హోటళ్లలో సేవలు, ఇటుక బట్టీలలో పనులు, డ్రైవర్లుగా, గృహ సేవకులుగా, వాచ్‌మెన్లుగా, పరిశ్రమలలో మరియు ఇతర వృత్తులలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. అటువంటి ఈ క్రమంలో ఎవరి వద్ద అయితే ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులు పనిచేస్తున్నారో, వారు తమ వద్ద పనిచేస్తున్న ప్రతి కార్మికుడిని రెండు లేదా మూడు రోజులలోగా మంత్రాలయం పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి హాజరు పరచాలన్నారు. అదేవిధంగా, ఆ కార్మికుల పూర్తి పేరు, తండ్రి పేరు, స్వస్థల చిరునామా, ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, గతంలో పనిచేసిన ప్రదేశం, ప్రస్తుతం పనిచేస్తున్న ప్రదేశం, యజమాని పేరు, కాంట్రాక్టర్ పేరు, ఫోటోలు మరియు ఇతర అవసరమైన వివరాలను పోలీసు శాఖ నిర్దేశించిన ప్రొఫార్మాలో పూర్తి చేసి సమర్పించాలన్నారు. పోలీసు శాఖ తరచూ నిర్వహించే తనిఖీలలో భాగంగా ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులను ప్రశ్నించినప్పుడు, వారు ఎక్కడ పనిచేస్తున్నారు, ఎవరి వద్ద నివసిస్తున్నారు, ఎవరి ఆధ్వర్యంలో పనిచేస్తున్నారు అనే వివరాలు వెల్లడించిన సందర్భంలో, ఆ కార్మికుల వివరాలు పోలీస్ స్టేషన్ రికార్డుల్లో లేనట్లయితే సంబంధిత యజమాని, కాంట్రాక్టర్ లేదా బాధ్యులైన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కావున మంత్రాలయం పట్టణ ప్రజలందరూ, ముఖ్యంగా యజమానులు మరియు కాంట్రాక్టర్లు, ఈ విషయాన్ని అత్యంత ప్రాముఖ్యతతో తీసుకొని వెంటనే పోలీసు శాఖకు సహకరించి, అవసరమైన వివరాలు సమర్పించి, పట్టణ శాంతి భద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావలసిందిగా మంత్రాలయం గ్రామ ప్రజలకు సిఐ దస్తగిరి బాబు సూచించారు.



## లాడ్జిల్లో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే చర్యలు తప్పవు-మంత్రాలయం సిఐ దస్తగిరిబాబు



మంత్రాలయం, మే 11(శ్రీచక్ర) : లాడ్జిల్లో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని మంత్రాలయం సిఐ దస్తగిరి బాబు అన్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ మల్లికార్జున తో కలిసి మంత్రాలయం లోని లాడ్జి యాజమానులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, లాడ్జ్ లో గది తీసుకునే ప్రతి వ్యక్తి యొక్క పూర్తి వివరాలు నమోదు చేయాలి. తప్పనిసరిగా ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డు ఆధార్ కార్డ్ , డ్రైవింగ్ లైసెన్స్ , పాస్పోర్ట్ , తీసుకొని జిరాక్స్ / స్కాన్ కాపీ భద్రపరచాలి. గది ఇచ్చిన వారి పేరు, చిరునామా, మొబైల్ నెంబర్, వచ్చిన తేదీ సమయం, వెళ్లిన తేదీ సమయం రిజిస్టర్‌లో నమోదు చేయాలి. అనుమానాస్పద వ్యక్తులు, నకిలీ గుర్తింపు పత్రాలు ఉపయోగించే వారు, లేదా అనుచిత ప్రవర్తన కలిగిన వ్యక్తులకు గది ఇవ్వకూడదు. మైనర్ బాలురు, బాలికలు అనుమానాస్పద పరిస్థితుల్లో వచ్చినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి. వ్యభిచారం, జూదం, మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ కార్యకలాపాలకు నిర్వహించరాదు. ప్రతి లాడ్జ్ లో సీసీ కెమెరాలు పనిచేసే విధంగా ఏర్పాటు చేసి కనీసం 30 రోజుల వరకు ఫుటేజ్ భద్రపరచాలి. లాడ్జ్ సిబ్బంది వివరాలు కూడా పోలీస్ స్టేషన్‌లో నమోదు చేయించాలి. విదేశీయులు గది తీసుకున్న పక్షంలో సంబంధిత చట్టాల ప్రకారం వెంటనే సమాచారం ఇవ్వాలి. రాత్రి సమయంలో గది తీసుకునే వారి వివరాలను ప్రత్యేకంగా పరిశీలించాలి. ఎటువంటి గొడవలు, అనుమానాస్పద మరణాలు, దొంగతనాలు లేదా చట్టవిరుద్ధ సంఘటనలు జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు పూర్తి సహకారం అందించాలి. లాడ్జ్ లో శుభ్రత, అగ్ని ప్రమాద నివారణ చర్యలు మరియు అత్యవసర భద్రతా ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలి. పై సూచనలు పాటించని యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

## శ్రీశ్రీ హనుమాన్ జన్మదినోత్సవ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్న మాజీ ఎంపీ బుట్టా రేణుక,



ఎమ్మిగనూరు, మే, 11 (శ్రీ చక్ర):-ఎమ్మిగనూరు పట్టణంలోని హనుమాన్ నగర్‌లో శ్రీశ్రీ వజ్ర అభయ నవరూప ఆంజనేయ స్వామి దేవాలయంలో వైశాఖ మాసం సందర్భంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతున్న శ్రీ హనుమాన్ జన్మదినోత్సవ మహోత్సవ కార్యక్రమానికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూల్ పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ బుట్టా రేణుక ని పట్టణ శ్రీ హనుమాన్ జన్మదినోత్సవ కమిటీ మరియు ఆలయ జీర్ణోద్ధారణ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు బుట్టా రేణుక ని కలిసి ఆహ్వాన పత్రికను అందజేసి, మంగళ వారం ఉదయం 7:30 గంటల నుండి దేవాలయంలో నిర్వహించనున్న శ్రీ గణపతి, లక్ష్మీదేవి, సరస్వతి దేవి మరియు శ్రీ సీతారాముల అభిషేకం, శ్రీ ఆంజనేయస్వామి ఆకుపూజ, అభిషేకం, సింధూర అర్చన వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలకు హాజరై భక్తులను ఆశీర్వదించాలని కోరారు. అలాగే మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించనున్న మహా అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 4 గంటలకు జరగనున్న బ్రహ్మాండమైన శోభాయాత్రలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. శ్రీశ్రీ హనుమాన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయ అభివృద్ధి మరియు జీర్ణోద్ధారణ పనులను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న కమిటీ సభ్యుల సేవలను బుట్టా రేణుక అభినందించారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగ జిల్లా అధ్యక్షులు యం.కె.శివప్రసాద్, ఎమ్మిగనూరు మండల యువజన విభాగ అధ్యక్షులు బనవాసి బసి రెడ్డి, పట్టణ కార్యదర్శి జేరుబండి రఘువీర, కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రముఖులు మరియు ఆలయ సేవకులు, తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజుల పాటు విద్యా శిబిరం

మంత్రాలయం, మే11, (శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం ఆధ్వర్యంలో పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థులు ఆదేశానుసారం రెండు రోజుల పాటు విద్యా శిబిరం నిర్వహించామని మంత్రాలయం దాస సాహిత్య ప్రధాన సారథి విద్వాన్ సులాది హనుమేశాచార్ తెలిపారు. సోమవారం మంత్రాలయ శ్రీ గురుసర్వోమ దశసాహిత్య ప్రాజెక్ట్, 2026 సంవత్సరపు నూతన భజన మండలుల కొరకు మంత్రాలయం ప్రాంగణంలో ఒక విద్యా శిబిర కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. మంత్రాలయ దశసాహిత్య ప్రధాన సారథి అయిన విద్వాన్ సులాది హనుమేశాచార్ నాయకత్వంలో, రెండు రోజుల పాటు జరిగే ఈ విద్యా శిబిరంలో సుప్రభాత ధ్యానం, హరిదాసర పద ధ్యానం, హరిదాసర పద సాధన, భగవద్రూప ధ్యానం, శ్రీమధ్వమత పంచభేదాల ధ్యానం, మొదలైన వాటిపై అభ్యాసం ఉంటుందని తెలిపారు. భజనమండలుల సభ్యులు వివిధ నగరాల నుండి వచ్చారన్నారు.




## ఎంఎస్ జెడ్పీహెచ్ బాలికల ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పరీక్షా ఫలితాలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఘన సన్మానం,

ఎమ్మిగనూరు, మే, 11 (శ్రీ చక్ర): ఎమ్మిగనూరు పట్టణంలోని మాచాని సోమప్ప జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల సన్మాన కార్యక్రమంలో మరియు పతకాలు, ప్రశంసా పత్రాలను ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేసి సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని దీపప్రజ్వలనతో ప్రారంభించి, మా తెలుగు తల్లికి మల్లెపూదండ గీతాన్ని ఆలపించారు. అనంతరం ఎస్ఎస్సీ పరీక్షల్లో 550కు పైగా మరియు 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థినులకు పతకాలు, ప్రశంసా పత్రాలతో సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు మరియు తల్లిదండ్రులు మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేసిన 100 రోజుల ప్రత్యేక ప్రణాళిక తమకు ఎంతో ఉపయోగపడిందని, ఉన్నత మార్కులు సాధించడంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. విద్యార్థులను పెద్ద లక్ష్యాలతో ముందుకు సాగాలని ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర్ రెడ్డికి మరియు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక వసతులు, ఆధునిక సదుపాయాలు కల్పించేందుకు






కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రతి విద్యార్థి ఉత్తమ విద్యను ప్రభుత్వ పాఠశాలల ద్వారానే పొందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు పెట్టుకుని కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు. అలాగే ఈ పాఠశాలలో చదివే విద్యార్థులు ప్రతిష్టాత్మక : విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందే స్థాయికి చేరుకోవడం గొప్ప విజయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు, ప్రధాన ఉపాధ్యాయులు, మార్కెట్ యార్డు చైర్మన్, కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ చైర్మన్, స్కూల్ విద్యా కమిటీ చైర్మన్, టీడీపీ పార్లమెంట్ నాయకులు, పట్టణ కమిటీ సభ్యులు, వార్డ్ కమిటీ సభ్యులు, క్లస్టర్ కన్వీనర్లు, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో జాప్యాన్ని సహించను

**స్మార్ట్ సిటీ లక్ష్యంగా సమిష్టిగా కృషి చేయాలి**
**రహదారుల గుంతల గుర్తింపుకు ఏఐ సాంకేతికత వినియోగించాలి**
**తాగునీటి సరఫరా, పార్కుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**
**మున్సిపల్ అధికారుల సమీక్షలో మంత్రి టీ.జీ. భరత్ గుప్తా**



కర్నూలు , మే 11 (శ్రీచక్ర): నగరాభివృద్ధికి సంబంధించిన పనుల్లో ఎలాంటి జాప్యాన్ని సహించబోమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ. భరత్ గుప్తా స్పష్టం చేశారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి మున్సిపల్ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. గతంలో ఇచ్చిన ఆదేశాల అమలుపై ఆరా తీశారు, పెండింగ్ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు అన్ని అందరూ సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. రహదారులపై ఉన్న గుంతలను గుర్తించి వెంటనే పూడ్చేందుకు ఏఐ సాంకేతికత సహాయం తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన ప్రాంతాల్లో రహదారుల విస్తరణపై స్టడీ నిర్వహించాలని తెలిపారు. సుంకేసుల జలాశయం నుండి మునగాలపాడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుకు పైప్‌లైన్ పనులను వేగవంతం చేయాలని, నెలలోపు పూర్తి చేయాలని సూచించారు. తాగునీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, అవసరమైతే అదనపు సిబ్బందిని తీసుకుని సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. గార్గేయపురం డంప్‌యార్డులో బయో మైనింగ్ పనులు, ప్లాంట్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. చెత్త సేకరణకు అవసరమైన ఆటోలను త్వరలోనే తెప్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజాధనం ఆదా చేసేలా సచివాలయాల తరలింపు, అలాగే అవసరమైన మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు పంప్ హౌస్, గణేష్ నగర్ ప్రాంతాల్లో భూమి కేటాయించాలని సూచించారు. పార్కుల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చేపట్టాలని, తొలి దశలో ఆరు పార్కులను అభివృద్ధి చేయాలని తెలిపారు. నగరంలో పూడికతీత పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు. ఆస్తి పన్ను మొండి బకాయిదారులపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు స్పష్టం చేశారు. టిడ్కో గృహాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, అక్కడ మౌలిక సదుపాయాలు కల్పించి తాగునీటి సరఫరాను మెరుగుపరచాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, ఆర్వోలు జునైద్, స్వర్ణలత, వాజిద్, ఇంచార్జీ సిటి ప్లానర్ వై.వి. వెంకటరమణ, అకౌంట్స్ ఆఫీసర్ రఘునందన్, పబ్లిక్ హెల్త్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త అరుంధతీయవాడ తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం.., గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ చొరవతో తీరిన దశాబ్దాల కల..,



కోట : మే (శ్రీ చక్ర):కోట మండలం గూడలి పంచాయతీ పరిధిలోని కొత్త అరుంధతీయవాడ ప్రజలు ఎదుర్కొంటున్న మూడేళ్ల నాటి తాగునీటి కష్టాలకు గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ చొరవతో ఎట్టకేలకు మోక్షం లభించింది. ఈ వాడలో సుమారు 60 కుటుంబాలు నివసిస్తుండగా.. గత మూడేళ్లుగా ఇక్కడ తాగునీటి సమస్య తీవ్ర రూపం దాల్చింది. స్థానిక ప్రజలు నిత్యం తాగునీటి కోసం సుమారు 200 మీటర్లకు పైగా దూరంలో ఉన్న పాత అరుంధతీయవాడకు కాలినడకన వెళ్లి బిందెలతో నీటిని తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఎండనక వాననక మహిళలు పనులు మానుకుని మరీ గంటల తరబడి నీటి కోసం పడిగాపులు కాస్తూ తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ దీనావస్థను చూసి చలించిన గూడలి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పల్లెమల్లు వెంకట కృష్ణారెడ్డి.. సమస్య తీవ్రతను గూడూరు ఎమ్మెల్యే పాసిం సునీల్ కుమార్‌కు పూసగుచ్చినట్లు వివరించారు. ప్రజల కష్టాలను ఆలకించిన ఎమ్మెల్యే తక్షణమే స్పందించి నిధులు మంజూరు చేయడమే కాకుండా గ్రామంలోని ప్రధాన వాటర్ ట్యాంక్ నుండి కొత్త అరుంధతీయవాడ వరకు సుమారు 500 మీటర్ల మేర నూతన పైపులైన్ పనులను యుద్ధప్రతిపాదికన పూర్తి చేయించారు. ఈ పైపులైన్ ఏర్పాటుతో కొత్త అరుంధతీయవాడలో ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఇచ్చేందుకు మార్గం సుగమమైంది. గతంలోనూ ఈ ప్రాంతంలో చీకట్లు అలుముకుని ప్రజలు ఇబ్బంది పడుతుండగా ఎమ్మెల్యే చొరవ చూపి 70 వీధి దీపాలను ఏర్పాటు చేసి ఆ ప్రాంతంలో వెలుగులు నింపారు. తాజాగా తాగునీటి సమస్యను కూడా పరిష్కరించడంతో స్థానిక ప్రజల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. తమ సమస్యలకు శాశ్వత పరిష్కార మార్గాలు చూపుతున్న గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్‌కు తామంతా ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని గ్రామస్థులు భావోద్వేగంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పల్లెమల్లు వెంకట కృష్ణారెడ్డితో పాటు పంచాయతీ కార్యదర్శి జీవన్ కుమార్, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఆదేశాలతో జీ వి ఆర్ రొయ్యల ఫ్యాక్టరీ 4 లక్షలు సహాయార్థం..,

### శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన..,త్వరలోనే దేవాలయ నిర్మాణ పనులు పూర్తి చేస్తామని చాపల శ్రీనివాసులు వెల్లడి..,

కోట :మే 11 (శ్రీ చక్ర): గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు సాగర్ గ్రంధి (జీ వి ఆర్ )వారు కోట మండలం రాఘవాపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి యొక్క ప్రహరీ గోడ నిర్మాణానికి 4 లక్షల రూపాయలను కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా సోమవారం శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి వద్ద జీవీఆర్ కంపెనీ యాజమాన్యం కృష్ణ,కోటి,చిట్టేడు సొసైటీ చైర్మన్ చాపల. శ్రీనివాసులు చేతులమీదుగా శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ శంకుస్థాపన కార్యక్రమలో పెద్దలు అందరూ సంతోషంగా పాల్గొని కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో పెద్దలు శ్రీరామ్. గోపాలయ్య,చాపల మస్తానయ్య ,మర్రిబోయిన. కృష్ణయ్య,శ్రీరామ్. దామోదరం, చాపల రమణయ్య, చాపల విష్ణు,శ్రీ రామ్. రత్నయ్య, శ్రీరామ్. నాగేంద్ర,గడ్డం. హరీష్, శ్రీరామ్. ఉదయ్,జక్కా హరి,శ్రీరామ్. అ ంకయ్య,చిట్టేటి. మణి,చాపల శ్రీనివాసులు,చాపల గురప్ప లు ఉన్నారు.



## చెన్నప్పగారి పాలెం చెరువు ఆక్రమణకు గురి కాకుండా చూడాలి..,వినతిపత్రంను అందజేస్తున్న చంద్రశేఖరపురం గ్రామ రైతులు



కోట : మే 11 (శ్రీ చక్ర):చెన్నప్పగారి పాలెం చెరువును ఆక్రమణకు గురికాకుండా న్యాయం చేయాలని చంద్రశేఖరపురం గ్రామ రైతులు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం కోట మండలంలోని గూడలి పంచాయతీ పరిధి చంద్రశేఖరపురం లోని చెన్నప్ప గారి పాలెం చెరువును కొంతమంది భూస్వాములు ఆక్రమించుకుని లేఅవుట్ వేయడానికి గ్రావెల్ మట్టిని నింపుతున్నారని గతంలో చంద్రశేఖరపురం గ్రామ రైతులు అడ్డుకొని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా ప్రస్తుతం స్టేటస్ కో ఆర్డర్ ను మే 5వ తేది చెన్నప్ప గారి పాలెం చెరువును ఎలాంటి పనులు జరగకుండా యధావిధిగా అమలు చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో చంద్రశేఖరపురం గ్రామ రైతులు కోట తాహాసిల్దార్ కటారి. జయ జయ రావు ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ప్రస్తుతం చెన్నప్పగారి పాలెం చెరువులో ఎలాంటి లేఅవుట్ పనులు జరగకుండా చర్యలు తీసుకుని న్యాయం చేయాలని తాహాసిల్దార్ కటారి. జయ జయ రావు ను చంద్రశేఖరపురం గ్రామ రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆయకట్టు వైస్ ప్రెసిడెంట్ కొత్తాపు. బక్కయ్య,కయ్యాల. వెంకటేశ్వర్లు,టిడిపి నాయకులు బూచి. సుబ్రహ్మణ్యం,చెన్నూరు గిరివర్ధన్,చంద్రశేఖరపురం గ్రామ రైతులు ఉన్నారు.

## కోట మండల కేంద్రంలో అట్టహాసంగా 'బడి పిలుస్తోంది' ర్యాలీ

కోట : మే 11 (శ్రీ చక్ర):కోట మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడమే లక్ష్యంగా విద్యాశాఖ చేపట్టిన 'బడి పిలుస్తోంది' కార్యక్రమం సోమవారం ఉత్సాహభరితంగా కొనసాగింది. మండలంలో ఈ కార్యక్రమం సోమవారం అధికారికంగా ప్రారంభించిన మొదటిరోజే సత్ఫలితాలను ఇవ్వడం విశేషం. ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రుల్లో పెరుగుతున్న నమ్మకానికి నిదర్శనంగా, కార్యక్రమం మొదలైన తొలిరోజే ఐదేళ్లు నిండిన 9 మంది విద్యార్థులు ఒకటో తరగతిలో నూతనంగా ప్రవేశం పొందారు. ఈ సందర్భంగా ఎంపీపీఎస్ మెయిన్ పాఠశాలనుండిస్థానికగాంధీ బొమ్మ వరకు మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి అవగాహన ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు శిరీష,మస్తాన య్యలు మాట్లాడుతూ ప్రతి చిన్నారికి విద్యను అందించడం వారి ప్రాథమిక హక్కు అని,ప్రభుత్వ బడుల్లో ఉన్న ఆధునిక మౌలిక వసతులు,అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని పేర్కొన్నారు. నూతన ప్రవేశాలు,బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలలకు తీసుకురావడం, డ్రాపౌట్లను తగ్గించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం అని వారు వివరించారు. అనంతరం ఉపాధ్యాయులు,అధికారులు సమన్వయంతో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ విద్యా పథకాలపై అవగాహన కల్పించి కరపత్రాలు పంచారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రహంతుల్లా,ఉపాధ్యాయ బృందం, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని విద్యావశ్యకతపై నినాదాలు చేస్తూ గ్రామస్తుల్లో చైతన్యం నింపారు.

## సిఐటీయు లో సభ్యత్వ నమోదు కార్యక్రమం




కోట : మే 11 (శ్రీ చక్ర):నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘంలో కోట మండలం విద్యానగర్ లో సుమారు 50 మంది ఆటో కార్మికులు సోమవారం సిఐటియు అనుబంధ నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘంలో చేరి సభ్యత్వం నమోదు చేసుకుని సమావేశము ఏర్పాటు చేశారు.అనంతరం వారిలో నుండి 13 మంది కమిటీ సభ్యులుగా ఏర్పడి ఈ 13 మంది నుంచి అధ్యక్ష,కార్యదర్శు లుగా దారా.శేషయ్య,చల్లా భాస్కర్ ల ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ట్రెజరర్ గా పోలూరు. కృష్ణను,ఉపాధ్యక్షులుగా తురకా. అంకయ్య,సహాయ కార్యదర్శిగా చల్లా.శ్రీనాథ్,కమిటీ సభ్యులుగా ఉప్పల శీనయ్య,దారా.గిరిబాబు, గండికోటి.చిన్న,కనస్తూరయ్య,కట్టా గురుస్వామి,కసుమూరు నవీన్, దాన.శ్రీనివాసులు,ఇంగిలాల చెంగయ్య, పట్టపు యర్రయ్య ల ను కమిటీ సభ్యులు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది గా నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మారుబోయిన రాజా పాల్గొని మాట్లాడుతూ ఆటో కార్మికులు నిత్యం ప్రజలతో ప్యాసింజర్ పట్ల మంచి ప్రవర్తన కలిగి ఉండాలని అదేవిధంగా ఆటో కార్మికులు విధిగా యూనిఫామ్ ధరించి ఆటో పేపర్స్ ఫోర్సులో ఉంచుకోవాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని,మద్యం సేవించి ఆటో నడపరాదని,ఆటో కార్మికులంతా ఏకమై జీ.వో నెంబర్ 21 రద్దు కోసం,సంక్షేమ బోర్డు సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ఇమ్మడి కాశీనాథ్కు,హనుమ శోభాయాత్ర ఆహ్వాన పత్రిక ను హనుమ శోభాయాత్ర ఉత్సవ కమిటీ సభ్యులు



మార్కాపూర్ మే 11 శ్రీ చక్రమార్కాపురం జనసేన నియోజకవర్గ కార్యాలయం నందు హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ శోభాయాత్రకు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ ఇమ్మడి కాశీనాథ్ ని హనుమాన్ శోభాయాత్ర ఉత్సవ కమిటీ సభ్యులు రేపు జరగబోయే శోభాయాత్రలో పాల్గొనాలని ఆహ్వాన పత్రికను అందజేసిన హనుమస్వయాత్ర ఉత్సవ కమిటీ సభ్యులు గుంటక సుబ్బారెడ్డి ఇమ్మడిశెట్టి వీరా రావు హాలో కమిటీ సభ్యులు ఆహ్వానించడం జరిగిందిఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, మార్కాపురం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థాన కమిటీ సభ్యులు విజయరావు నరసింహారావు, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు, తర్లుపాడు మండల అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు, బెల్లంకొండ గోపి, జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు వీరిశెట్టి శ్రీనివాసులు, కమిటీ సభ్యులు ఇమ్మడిశెట్టి వీరారావు, గుంటక సుబ్బారెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.

## మార్కాపురం జిల్లా అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు.రూపొందించండి.

### అధికారులకు జిలా కలెకర్ విజయ సునీత ఆదేశం.




మార్కాపురం మే 11 (శ్రీ చక్ర) మార్కాపురం జిల్లా అభివృద్ధికి ప్రత్యేక.ప్రణాళికలు.రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో జిల్లా అధికారులతో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ను అభివృద్ధి పథంలో నడపడానికి శాఖల వారీగా ప్రణాళికలు తయారు చేయాలన్నారు. జిల్లాలో ప్రజా సమస్యలపై సంతృప్తికరంగా పనిచేయాలని సూచించారు. త్రాగునీరు, పారిశుధ్య కార్యక్రమాలు పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం పెంచాలని అధికారులు ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన మరమ్మత్తులను చేపట్టాలని చెప్పారు. సంక్షేమ పాఠశాలలు, హాస్టల్స్ ను పాఠశాలల ప్రారంభం నాటికి సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. జిల్లాను హార్టికల్చర్ హాఫ్ గా తయారు చేయడానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ, ఉద్యాన పంటలను ప్రోత్సహించాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు సీజన్ నాటికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఒక నెలలో నాలుగు శుక్రవారాల పాటు వారాలు పాటు జిల్లాలోని ఆయా నియోజకవర్గాల్లో పిజిఆర్ఎస్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, హౌసింగ్ పీడీ మోహన్ రావు, మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, ఐసిడిఎస్ ఇన్చార్జి పీడీ పద్మావతి, మైక్రో ఇరిగేషన్ పీడీ జెన్నెమ్మ, జిల్లా రవాణా శాఖ అధికారి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మార్కాపురం జిల్లాలో సిబ్బంది కొరత సమస్యకు పరిష్కారం

### ముఖ్యమంత్రికి, కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపిన బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి.



మార్కాపురం మే 11 (శ్రీ చక్రం)మార్కాపురం:వెనుకబడిన ప్రాంతంలో వెలుగులు నింపే సంకల్పం ఉన్న పాలన మాత్రమే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తుందని. దశాబ్దాలుగా అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్న పశ్చిమ ప్రకాశం ప్రజల ఆశయాలకు రూపం ఇచ్చిన కూటమి ప్రభుత్వం మార్కాపురాన్ని నూతన జిల్లాగా ఏర్పాటు చేసి అభివృద్ధి దిశగా చారిత్రాత్మక అడుగు వేసిందని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.. దశాబ్దాల ప్రజల కలను సాకారం చేసిన కూటమి ప్రభుత్వం అదే అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని అన్నారు.. ఎన్నో ఏళ్లుగా పరిపాలనా పరంగా నిర్లక్ష్యానికి గురైన మార్కాపురం ప్రాంతానికి జిల్లా హోదా కల్పించడం ద్వారా ఈ ప్రాంత అభివృద్ధికి బలమైన పునాది పడిందన్నారు. నూతనంగా ఏర్పాటైన మార్కాపురం జిల్లాలో ప్రస్తుతం సిబ్బంది కొరత సమస్య నెలకొన్న నేపథ్యంలో, అమరావతిలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో మార్కాపురం జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయ సునీత గారు ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం సంతోషకరమన్నారు. జిల్లా ప్రజలకు వేగవంతమైన మరియు సమర్థవంతమైన పరిపాలన అందించాలనే లక్ష్యంతో ఆధునిక సౌకర్యాలతో కూడిన కొత్త కార్యాలయాలను వారం రోజుల్లోగా ఏర్పాటు చేసి, అవసరమైన సిబ్బందిని నియమించాలని ముఖ్యమంత్రి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం అభినందనీయమన్నారు. నూతన జిల్లాల అభివృద్ధి, గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన పాలన, ప్రజలకు త్వరితగతిన ప్రభుత్వ సేవలు అందించడంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం హర్షణీయమని పేర్కొన్నారు. మార్కాపురం జిల్లా సమగ్ర అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు భవిష్యత్తులో ఈ ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలను మరింత మెరుగుపరుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మార్కాపురం జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయ సునీత కి జిల్లా ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.

## ద్రాక్షారామం భీమేశ్వర స్వామి ఆలయంలో వెయ్యి సంవత్సరాల అంచెంచల విశ్వాస కార్యక్రమం

### ఆధ్యాత్మిక సాంస్కృతి కార్యక్రమాలు. కోటిపల్లి గోదావరి నుండి కలశ యాత్ర స్వామివారి సన్నిధిలో సామూహిక ఓంకార జపం





రామచంద్రపురం,మే 11( శ్రీచక్ర)దక్షిణ కాశీగా విరాజుల్లుతున్న ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో సోమవారం సోమనాథ స్వాబీమాన పర్వం -1000 సంవత్సరాల అచంచల విశ్వాసం అనే కార్యక్రమం నిర్వహించారు . భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ పిలుపుమేరకు గుజరాత్ సౌరాష్ట్ర తీరంలో కొలువై ఉన్న శ్రీ సోమనాథ ఆలయం పై విదేశీ దాడులు తర్వాత పునః ప్రతిష్ట చేసి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ద్వాదశ జ్యోతిర్లింగాలలో మొదటిది అయిన శ్రీ సోమనాథ క్షేత్ర వైభవాన్ని స్మరించుకునేందుకు ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు వివిధ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఉదయం 6 గంటలకు కోటిపల్లి గోదావరి తీరం నుండి కలశ యాత్ర జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళా మణులు గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం శ్రీ స్వామి వారి సన్నిధిలో సామూహిక ఓంకార జపం చేసారు. సోమనాధుని సంకల్ప ప్రతిజ్ఞభక్తులచే 108 సార్లు సామూహిక శివ పంచాక్షరి రచనా కార్యక్రమం నిర్వహించబడింది. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఉదయం 10 గంటల నుండి సోమనాథ జ్యోతిర్లింగ క్షేత్రం నుండి ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో జరుగు కార్యక్రమల ప్రత్యక్ష ప్రసారన్ని భక్తులు వీక్షించే విధంగాఎల్ఈడిస్క్రీన్లుఏర్పాటుచేసారు.ఆలయసహాయ కమిషనర్ , కార్యనిర్వాహణాది కారిని అల్లు వెంకట దుర్గ భవాని ఈ కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షించి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జ్యోతిర్లింగ క్షేత్రం నుండి ప్రత్యక్ష ప్రచారం వీక్షణ. ద్రాక్షారామం భీమేశ్వర స్వామి ఆలయంలో అంచంచల విశ్వాసం కార్యక్రమం.

రామచంద్రపురం,మే 11( శ్రీచక్ర)సోమనాథ్ అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో సోమవారం సోమనాథ స్వాబీమాన పర్వం -1000 సంవత్సరాల అచంచల విశ్వాసం అనే కార్యక్రమం నిర్వహించారు.భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు గుజరాత్ ప్రభాస్ పటన్ సౌరాష్ట్ర తీరంలో కొలువై ఉన్న శ్రీ సోమనాథ ఆలయం పై విదేశీ దాడులు తర్వాత పునః ప్రతిష్ట చేసి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు.ద్వాదశ జ్యోతిర్లింగాలలో మొదటిది అయిన శ్రీ సోమనాథ క్షేత్ర వైభవాన్ని స్మరించుకునేందుకు ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు వివిధ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు దేవస్థానం ఆలయ కార్యనిర్వహణాధికారిని ఆధ్వర్యంలో నిర్వహించారు.శ్రీ భీమేశ్వర స్వామి వారి సన్నిధిలో సామూహిక ఓంకార జపం,తదుపరి సోమనాధుని సంకల్ప ప్రతిజ్ఞ,విద్యార్థులు, భక్తులచే 108 సార్లు సామూహిక శివ పంచాక్షరి రచనా కార్యక్రమం నిర్వహించారు.ఉదయం 10 గంటల నుండి సోమనాథ జ్యోతిర్లింగ క్షేత్రం నుండి ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో జరుగు కార్యక్రమాల ప్రత్యక్ష ప్రసారం ఎల్.ఇ.డి స్క్రీన్ ద్వారా ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు,అనకాపల్లి జిల్లా బిజెపి ఇంచార్జి కర్రి చిట్టిబాబు,మండల బిజెపి అధ్యక్షుడు ఆకేటి శ్రీ కృష్ణ, జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు కొట్టువాడ హరిబాబు,మండల బిజెపి కార్యదర్శి పుల్లెల రామమూర్తి, రామచంద్రపురం పట్టణ బిజెపి అధ్యక్షుడు దునే శ్రీనువాస్,కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు పట్నాల గణపతి,వారధి సాధన సమితి అధ్యక్షుడు సలాది సతీష్ నాయుడు,బిజెపి మహిళా నేత సత్యవతి, ఆర్.ఎస్.ఎస్.నాయకులు బి.వి.బి.ఎల్.నారాయణ, బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి నాగిరెడ్డి సతీష్ రావు,ఆలయ ఈ.ఓ భవాని, సిబ్బంది,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు



## పిల్లల ను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

### జిల్లా కలెక్టర్ విజయ సునీత



మార్కాపురం మే 11 ( శ్రీ చక్ర) మార్కాపురం ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులు చేర్పించాలి తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ పిలుపు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత ఒక ప్రకటన లో పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య డిజిటల్ క్లాస్ రూమ్స్ ఇంగ్లీష్ మీడియం ఉచిత పాఠ్యపుస్తకాలు యూనిఫార్మ్‌లు, మధ్యాహ్న భోజనం, తల్లికి వందనం వంటి అనేక కార్యక్రమాలు అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాణించాలని ఆమె విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులు చేరేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. వినూతనంగా ఇమేజ్ జనరేషన్

## మార్కాపురం జిల్లా కలెక్టర్ ను కలిసిన శివన్నారాయణ



మార్కాపురం,శ్రీ చక్ర,మే 11:శ్రీ చక్ర)మార్కాపురం జిల్లా డి ఆర్ డి ఏ-వెలుగు ప్రాజెక్ట్ డైరెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన బి. శివన్నారాయణ సోమవారము న జిల్లా కలెక్టర్ విజయ్ సునీత ఐఏఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశారు. కలెక్టర్ ను కలిసిన వారిలో పలువురు అధికారులు ఉన్నారు.


## డిపో మేనేజర్ సమక్షంలో పోయిన బ్యాగ్ బంగారంతో అందజేత.



రామచంద్రపురం,మే 11 ( శ్రీచక్ర)ఆర్టీసీ బస్సులో బంగారం వస్తువులతో ఉన్న బ్యాగ్ మరిచిపోవడంతో అప్రమత్తమైన ఆర్టీసీ సిబ్బంది ఆ బ్యాగును ప్రయాణికురాలు చెంతకు భద్రంగా తెచ్చి అందజేసిన ఘటన రామచంద్రపురం ఆర్టీసీ డిపోకు చెందిన కార్మికుల నిజాయితీకి నిదర్శనంగా నిలిచింది.దీంతో ఆర్టీసీ సంస్థ వస్తు భద్రతకి ఎంతో ప్రాధాన్యిస్తుందని రామచంద్ర పురం డిపో మేనేజర్ పేపకాయల భాస్కరరావు పేర్కొన్నారు .ఈమేరకు సోమవారం రామచంద్రపురం ఏపీఎస్ ఆర్టీసీ పాత బస్టాండ్ వద్ద ఒక 60 సంవత్సరాల ముసలావిడ రాజనగరం బస్సు ఎక్కగా బస్సు రాజమండ్రి వెళ్దామని చెప్పగా దిగిపోయింది. దీంతో ఆ బస్సులో తన బ్యాగ్ మరిచిపోయి డిపోకు వచ్చి అధికారులకు తెలియజేయుగా వెంటనే స్పందించిన మేనేజర్ భాస్కరరావు అప్రమత్తమై ఆ బస్సు వివరాలు సేకరించి బస్సు కండక్టర్ కు ఫోన్ చేసి అడిగి తెలుసుకున్నారు . దీంతో బస్సులో బ్యాగ్ ఉందని నిర్ధారణకు రావడంతో ప్రయాణికురాలు పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డిగూడెం వాస్తవ్యురాలు కాలెపు ప్రభావతి హమ్మయ్య అనుకుంటూ ఊపిరి పీల్చుకున్నారు .బస్సు వచ్చిన తర్వాత ఆమె సంబంధించిన బ్యాగ్ తోపాటు దానిలో గల సుమారు ఆరు లక్షల విలువైన బంగారం వస్తువు డిపో మేనేజర్ భాస్కరరావు సమక్షంలో ఆమెకు అందజేసారు . దీంతో ప్రజా సేవలో ఆర్టీసీ సంస్థ వస్తు భద్రతకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని సంస్థ కార్మికులు నిజాయితీకి మారుపేరుగా చెప్పవచ్చుఅని ఆర్టీసీ ప్రయాణికురాలు ప్రభావతి డిపో మేనేజర్ వేపకాయల భాస్కరరావుకి డ్రైవర్ , కండక్టర్ సత్తిబాబు కృతజ్ఞతలు తెలియజేసింది . దీంతో ఆ ఆర్టీసీలో ప్రయాణం సుఖమయమే కాకుడా వస్తు భద్రతకు నిదర్శనమనే దానికి ఈరోజు సంఘటనే ఉదాహరణగి చెప్పవచ్చు.

## 13,15 తేది ల్లో రెండు రోజులు విద్యుత్ కు అంతరాయం

కాజులూరు, మే 11( శ్రీచక్ర)ఏపీ ట్రాన్స్కో గొల్లపాలెం పరిధిలోగల 132 కె.వి లైన్లు మరమ్మతుల్లో భాగంగా రెండు రోజులపాటు విద్యుత్ అంతరాయం జరగనుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు భాస్కరరావు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటనలో విషయాన్ని ఈ విషయాన్ని తెలియజేశారు.13-05-2026 మరియు 15-05-2026 వ తేదీలలో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2 గం"ల వరకు గొల్లపాలెం పరిధి లో గల 132 కేవీ లైన్ల మరమత్తుల భాగంగా కాజులూరు మండలం ,కరప మండలం తాళ్లరేవు మండలం పెదపూడి మండలంలో గల సంపర సబ్ స్టేషన్ పరిధి లో గల గ్రామములకు , ఇండస్ట్రియల్ మరియు ఆక్వా సర్వీసులకు అవసరమునుబట్టి అత్యవరస పరిస్థితిలో సరఫరా నిలిపివేయిదురని పేర్కొన్నారు.కావున విద్యుత్ వినియోగదారులు పేర్కొన్నారు. ఈ విషయాన్ని గమనించి సహకరించవలసిందిగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉదయ భాస్కర్ పేర్కొన్నారు.



# 'గోబీ మంచూరియా'.. ఇంట్లోనే ఇలా ఈజీగా తయారు చేసుకోండి..!



సాధారణంగా మంచూరియా అనగానే చాలామందికి నోరూరుతుంది. ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో మంచూరియాను తింటుంటారు. ఇంట్లో చేసుకోవడానికి చాలా మంది ఎందుకో ఆసక్తి చూపించరు. ఇంకొంత మందికి ఎలా చేసుకోవాలో తెలియదు. ఈ క్రమంలో ఇంట్లోనే ఈజీగా తక్కువ పదార్థాలతో గోబీ మంచూరియాను ఎలా తయారు చేయాలి..? కావాల్సిన పదార్థాలు ఏంటి..? పూర్తి వివరాలు ఇక్కడ చూద్దాం..గోబీ మంచూరియాకు కావాల్సిన పదార్థాలు చూస్తే ముందుగా గోబీ(కాలీఫ్లవర్) ఒకటి మధ్య పరిమాణం(ముక్కలు చేసినవి), అల్లం వెల్లుల్లి పేస్ట్ ఒక టేబుల్ స్పూన్, కారం రెండు టేబుల్ స్పూన్ లు, సోయా సాస్ ఒక టేబుల్ స్పూన్, టమాటో సాస్ రెండు టేబుల్ స్పూన్ లు, ఉప్పు తగినంత, కార్న్ ఫ్లోర్ అర కప్పు, మైదా పావు కప్పు, వెనిగర్ ఒక టేబుల్ స్పూన్, స్ప్రింగ్ ఆనియన్స్ రెండు టేబుల్ స్పూన్ లు, నూనె వేయించడానికి సరిపడా, నీరు అవసరమైనంత తీసుకోవాలి.గోబీ మంచూరియా తయారీ విధానం చూస్తే ముందుగా గోబీ ముక్కలను కడిగి, కార్న్ ఫ్లోర్, మైదా, అల్లం వెల్లుల్లి పేస్ట్, కారం, ఉప్పు , కొద్దిగా నీరు వేసి బాగా కలుపుకోవాలి. ఇప్పుడు నూనె వేడి చేసి అందులో ముక్కలను పిండిలో ముంచి డీప్ ఫ్రై చేసుకోవాలి. అలా వేగిన వాటిని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు వేరే కడాయిలో కొద్దిగా నూనె వేయాలి. ఆ తర్వాత సోయా సాస్, టమాటో సాస్, వెనిగర్, స్ప్రింగ్ ఆనియన్స్ వేసి ఒక నిమిషం పాటు వేగనివ్వాలి. సాస్ లో వేయించిన గోబీ ముక్కలను వేసి బాగా కలపాలి. అంతే గోబీ మంచూరియా రెడీ అయినట్టే.. ఇప్పుడు వేడి వేడిగా గోబీ మంచూరియాను సర్వ్ చేసుకోవడమే..

# మన నోటిలోని బాక్టీరియా ఒకదానితో ఒకటి మాట్లాడుకుంటాయట!

నోటి ఆరోగ్యంపై ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న పరిశోధనల్లో ఒక సంచలనాత్మక విషయం వెలుగులోకి వచ్చింది. ఇప్పటివరకు మనం పళ్లు తోముకోవడం లేదా మౌత్ వాష్‌లు ఉపయోగించడం ద్వారా బాక్టీరియాను 'చంపడం' మాత్రమే మనకు తెలుసు. కానీ, బాక్టీరియాను చంపాల్సిన పనిలేకుండానే, అవి ఒకదానితో ఒకటి మాట్లాడుకోకుండా చేస్తే చాలు.. మన పళ్లు భద్రంగా ఉంటాయని శాస్త్రవేత్తలు కనుగొన్నారు. అమెరికాలోని వాషింగ్టన్ డి.సి.లో జరిగిన ఈ సరికొత్త పరిశోధన వివరాలు ఇప్పుడు దంత వైద్య రంగంలో హాట్ టాపిక్‌గా మారాయి. 2026 అసెంబ్లీ ఎన్నికలు - వన్ ఇండియాలో పూర్తి వివరాలు మన నోటిలో దాదాపు 700 రకాల బాక్టీరియా జాతులు ఉంటాయి.



ఇవన్నీ ఊరికే ఉండవు.. ఒకదానితో ఒకటి రసాయన సంకేతాల ద్వారా నిరంతరం మాట్లాడుకుంటూ ఉంటాయి. దీన్ని శాస్త్రీయంగా 'కోరం సెన్సింగ్' అంటారు. ఇవి ఇలా మాట్లాడుకుంటూ జట్టు కట్టడం వల్లే దంతాలపై 'ప్లాక్' (దంత ఫలకం) ఏర్పడుతుంది. ఈ సంభాషణలకు అడ్డుకట్ట వేస్తే, అవి హానికరమైన ముఠాలుగా ఏర్పడలేవని శాస్త్రవేత్తలు గుర్తించారు. బాక్టీరియాను నిర్మూలించడానికి బదులు, వాటి ప్రవర్తనను మార్చడమే ఈ కొత్త టెక్నిక్ ఉద్దేశ్యం. మరిన్ని కనుగొనండి తెలుగు నిఘంటువు తెలుగు సంగీతం వార్త బులెటిన్ భారతీయ సంస్కృతి తెలుగు నేర్చుకోండి ఆక్సిజన్‌తో మారుతున్న సిగ్నల్స్ ఈ పరిశోధనలో మరో కీలక విషయం ఏంటంటే.. చిగుళ్ల పైన (ఆక్సిజన్ ఉండే చోట), చిగుళ్ల కింద (ఆక్సిజన్ లేని చోట) బాక్టీరియా వేర్వేరు రకాలుగా మాట్లాడుకుంటాయి. ఆక్సిజన్ సమృద్ధిగా ఉన్నప్పుడు బాక్టీరియా పంపే సంకేతాలను అడ్డుకుంటే, నోటి ఆరోగ్యానికి మేలు చేసే 'మంచి బాక్టీరియా' పెరుగుతున్నట్లు పరిశోధకులు గమనించారు. అదే సమయంలో చిగుళ్ల వ్యాధికి కారణమయ్యే 'రెడ్ కాంప్లెక్స్' బాక్టీరియా సంఖ్య తగ్గుముఖం పట్టింది. 'లాక్టోనేస్' ఎంజైమ్‌తో విరుగుడు బాక్టీరియా సంభాషణలను ఆపడానికి శాస్త్రవేత్తలు 'లాక్టోనేస్‌లు' అనే ప్రత్యేక ఎంజైమ్‌లను వాడారు. ఇవి బాక్టీరియా పంపే రసాయన సందేశాలను మధ్యలోనే తుంచేస్తాయి. దీనివల్ల బాక్టీరియా తన వృద్ధిని సమన్వయం చేసుకోలేక, హానికరమైన పొరలుగా ఏర్పడలేవు. ఇది అడవిలో చెట్లు పెరిగే క్రమం లాంటిదని, మొదట వచ్చే మంచి మొక్కలను ఉంచి, తర్వాత వచ్చే కలుపు మొక్కలను (హానికర బాక్టీరియా) రాకుండా చేయడమే ఈ వ్యూహమని ప్రొఫెసర్ మైకేల్ ఎలియాస్ వివరించారు. యాంటీబయాటిక్స్ అవసరం లేకుండానే.. ప్రస్తుతం చాలా బాక్టీరియాలు యాంటీబయాటిక్స్‌కు లొంగడం లేదు ఇలాంటి సమయంలో వాటిని చంపడానికి ప్రయత్నించకుండా, వాటిని దారికి తెచ్చే ఈ విధానం ప్రజారోగ్యానికి పెద్ద వరమని చెప్పాలి. ఈ టెక్నాలజీ కేవలం నోటికే పరిమితం కాకుండా, శరీరంలోని ఇతర భాగాల్లో వచ్చే ఇన్ఫెక్షన్లు, కొన్ని రకాల క్యాన్సర్ల చికిత్సలో కూడా ఉపయోగపడుతుందని శాస్త్రవేత్తలు ఆశిస్తున్నారు. "బాక్టీరియాపై యుద్ధం ప్రకటించొద్దు.. వాటితో దౌత్యం నడపండి" అనే కొత్త సూత్రంతో ఈ పరిశోధన సాగింది. త్వరలోనే మనం వాడే టూత్‌పేస్ట్‌లు లేదా జెల్స్‌లో ఈ రకమైన ఎంజైమ్‌లు వచ్చే అవకాశం ఉంది. అదే జరిగితే, దంతాల పసుపు రంగు (ప్లాక్) సమస్య మరియు చిగుళ్ల వ్యాధులకు శాశ్వత పరిష్కారం దొరికినట్లే!

# నెల్లూరు చేపల పులుసు.. ఇలా చేస్తే మొత్తం గిన్నె ఊడ్చేస్తారు..!

చేపల పులుసు అంటే చాలామందికి నోరూరుతుంది .చేపల పులుసును ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా చేస్తుంటారు. తెలంగాణ, ఆంధ్రా ఇలా ప్రాంతాలను బట్టి టేస్టు మారుతుంది. తీర ప్రాంత ప్రజలైతే నిత్యం చేపలు, పీతల పులుసు చేస్తుంటారు. ఇక నెల్లూరు చేపల పులుసు అంటే ఇష్టపడని వారుండరు. మరి సూపర్ టేస్టీ నెల్లూరు చేపల పులుసు ఎలా తయారు చేయాలి..? కావాల్సిన పదార్థాలు ఏంటి..? ఇప్పుడు చూద్దాం.. 2026 అసెంబ్లీ ఎన్నికలు - వన్ ఇండియాలో పూర్తి వివరాలు నెల్లూరు చేపల పులుసు తయారీకి కావాల్సిన పదార్థాలు చూస్తే చేప ముక్కలు 500 గ్రాములు, చింత పండు పెద్ద నిమ్మకాయ సైజంత, ఉల్లిపాయలు రెండు తరిగినవి, టమాటోలు రెండు తరిగినవి,



పచ్చిమిర్చి నాలుగు నుంచి ఐదు, అల్లం వెల్లుల్లి పేస్ట్ ఒక స్పూన్, కారం మూడు టేబుల్ స్పూన్ లు, పసుపు అర టేబుల్ స్పూన్, ధనియాల పొడి ఒకటిన్నర టేబుల్ స్పూన్, జీలకర్ర పొడి అర టేబుల్ స్పూన్, మెంతుల పొడి పావు టేబుల్ స్పూన్లు, కరివేపాకు, కొత్తిమీర, నూనె నాలుగు నుంచి ఐదు టేబుల్ స్పూన్ లు, ఉప్పు రుచికి తగినంత తీసుకోవాలి. మరిన్ని కనుగొనండి వెల్లుల్లి ఇప్పుడు నెల్లూరు చేపల పులుసు తయారీ విధానం చూస్తే ముందుగా చింతపండు నానబెట్టి పులుసు తీసుకోవాలి. ఆ తర్వాత చేపలను శుభ్రంగా కడిగి పసుపు, ఉప్పు కలిపి పక్కన పెట్టుకోవాలి. బాండీలో నూనె వేడి చేసి అందులో ఆవాలు, జీలకర్ర, మెంతులు, తరిగిన ఉల్లిపాయలు, పచ్చిమిర్చి వేసి వేయించుకోవాలి. ఆ తర్వాత అందులో అల్లం వెల్లుల్లి పేస్ట్ వేయాలి. అది మగ్గిన తర్వాత అందులో టమాటోలు వేసి మగ్గించుకోవాలి. ఆ తర్వాత కారం, పసుపు, ధనియాలు, జీలకర్ర, మెంతుల పొడి వేయాలి. ఆ మిశ్రమం మగ్గుతున్న క్రమంలో అందులో చింతపండు పులుసు, నీళ్లు, ఉప్పు వేసి మరిగించుకోవాలి. చివరగా అందులో చేప ముక్కలు వేసి 10 నుంచి 15 నిమిషాలు ఉడికించుకోవాలి. చివరగా కొత్తిమీర వేయాలి. అంతే సూపర్ టేస్టీ నెల్లూరు చేపల పులుసు రెడీ అయినట్టే..

# వెల్లుల్లి చేసే మేలు అంతా ఇంతా కాదు



వంటింట్లో ముఖ్య పదార్థంగా, సహజ ఔషధంగా వాడుకలో ఉంది వెల్లుల్లి. ఇందులో ఉండే ఔషధ గుణాలు అద్భుతం పచ్చి వెల్లుల్లిని తరిగి, నలిపి లేదా ముక్కలు చేసి తీసుకున్నప్పుడు 'అలిసిన్' అనే సల్ఫర్ విడుదలవుతుంది. ఈ అలిసిన్ గరిష్ఠ ఆరోగ్య ప్రయోజనాలిస్తుంది. వండినప్పటి కంటే పచ్చిగా తీసుకుంటేనే అలిసిన్ శరీరానికి ఉపయోగపడుతుంది. ఒక పచ్చి వెల్లుల్లి రెబ్బలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఎంజైమ్.. శరీరాన్ని బలోపేతం చేస్తాయి. 2026 అసెంబ్లీ ఎన్నికలు - వన్ ఇండియాలో పూర్తి వివరాలు ఒకరకంగా వెల్లుల్లిని సూపర్ ఫుడ్ గా చెప్పుకోవచ్చు. రోజూ పచ్చి వెల్లుల్లితో దినచర్యను ప్రారంభించడం వల్ల గుండెకు ఎంతగానో మేలు. జీర్ణవ్యవస్థ సక్రమంగా పని చేస్తుంది. పచ్చి వెల్లుల్లి రక్త ప్రసరణ, రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేస్తుందని, శరీరాన్ని నిర్విషీకరణ చేస్తుందని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. రోజూ ఇది తక్కువ మోతాదులో తీసుకుంటే మొత్తం ఆరోగ్యం మెరుగుపడుతుంది. 1. గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది గుండె సంబంధిత వ్యవస్థకు పచ్చి వెల్లుల్లి బలమైన మద్దతునిస్తుంది. ఇది రక్తపోటును తగ్గిస్తుంది. రక్తనాళాలను బిగుతుగా చేసి ఒత్తిడిని పెంచే ఆంజియోటెన్సిన్‌కు సహజ నిరోధకంగా పనిచేస్తుంది. దీనివల్ల కాలక్రమేణా గుండె జబ్బులు, స్ట్రోక్, రక్తపోటు ప్రమాదాలు తగ్గుతాయి. క్రమం తప్పకుండా వెల్లుల్లి తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయి సమతుల్యమవుతుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ ను పెంచుతుంది. దీంతో ధమనులు ప్లేక్ రహితంగా మారతాయి. 2. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది జీర్ణవ్యవస్థకు పచ్చి వెల్లుల్లి అద్భుతమైన ప్రీబయోటిక్. ఇది ప్రేగులలోని ప్రయోజనకర బ్యాక్టీరియాకు ఆహారంగా మారి, ప్రాసెస్ చేసిన ఆహారాలు లేదా ఒత్తిడి వల్ల దెబ్బతిన్న మైక్రోబయోమ్‌కు సమతుల్యతను పునరుద్ధరిస్తుంది. దీనివల్ల పొట్ట ఉబ్బరం తగ్గి, మలబద్ధకం లేకుండా, పోషకాలు మెరుగ్గా శరీరానికి అందుతాయి. పచ్చి వెల్లుల్లిలోని సహజ ఎంజైమ్‌లు కడుపులో జీర్ణ రసాలను ప్రేరేపించి, మలబద్ధకం, గ్యాస్ లేదా అజీర్ణం వంటి సాధారణ సమస్యలను చికాకు లేకుండా నివారిస్తాయి. 3. రోగనిరోధక శక్తిని పెంచుతుంది పచ్చి వెల్లుల్లిలోని అలిసిన్ శక్తివంతమైన యాంటీమైక్రోబియల్ లక్షణాలతో రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. పచ్చిగా తిన్నప్పుడు బాక్టీరియా, వైరస్‌లు, ఫంగస్‌లతో సమర్థవంతంగా పోరాడుతుంది. తెల్ల రక్త కణాలు చురుకుగా మారి, ఫ్లూ సీజన్‌లు లేదా కాలుష్యం నుండి రక్షణ కవచంగా పనిచేస్తాయి. 4. యాంటీఆక్సిడెంట్ రక్షణ కణాలను దెబ్బతీసి, వృద్ధాప్యాన్ని వేగవంతం చేసే హానికర ఫ్రీ రాడికల్స్‌ను పచ్చి వెల్లుల్లిలోని యాంటీఆక్సిడెంట్లు తటస్థీకరిస్తాయి. డైయాలిల్ డైసల్ఫైడ్ వంటి సల్ఫర్ సమ్మేళనాలు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి, కాలేయం, మెదడు, చర్మం వంటి ముఖ్యమైన అవయవాలను రక్షిస్తాయి. ఆర్థరైటిస్ వంటి దీర్ఘకాలిక సమస్యలతో ముడిపడిన మంటను తగ్గిస్తుంది. దీనివల్ల చర్మం కాంతివంతమౌతుంది. ఏకాగ్రత మెరుగుపడుతుంది. 5. శరీరాన్ని నిర్విషీకరణ చేస్తుంది పచ్చి వెల్లుల్లి కాలేయం నిర్విషీకరణ ప్రక్రియలకు తోడ్పడుతుంది. ఈ సహజ శుద్ధీకరణ రక్తం నాణ్యత, కళ్ళు, చర్మాన్ని మెరుగుపరుస్తుంది. వెల్లుల్లి రెబ్బను నలపడం వల్ల కాలుష్య కారకాలను బంధించి సులభంగా తొలగించే సమ్మేళనాలు విడుదలవుతాయి. ఇది శరీరం అంతర్గతంగా శుభ్రపడటానికి సహాయపడి, మొత్తం శరీర ఆరోగ్యం, జీవక్రియలకు చాలా ముఖ్యం. 6. రక్తంలో చక్కెర నియంత్రణ పచ్చి వెల్లుల్లి వల్ల ఇన్సులిన్ సున్నితత్వం, గ్లూకోజ్ జీవక్రియ మెరుగుపడుతుంది. ప్రీడయాబెటిస్ ఉన్నవారికి మంచి ఎంపిక. కణాలు చక్కెరను ఎలా ఉపయోగిస్తాయో మెరుగుపర్చి, రక్తంలో చక్కెరలో అకస్మాత్తుగా ఉండే హెచ్చుతగ్గులను నివారిస్తుంది. పచ్చి వెల్లుల్లి రక్తాన్ని తేలికగా పలుచబరచి, గడ్డకట్టిన రక్తాన్ని కరిగించే ఫైబ్రినోలిటిక్ ను పెంచుతుంది. ఇది రక్తం సురక్షితంగా ప్రవహించేలా చేసి, స్ట్రోక్ ప్రమాదం తగ్గుతుంది.

# "స్వీట్ కార్న్ మంచూరియా" ఎలా చేయాలంట

స్నాక్స్ గురించి చెప్పుకోవాలంటే.. కొంచెం కొత్త రుచిని ట్రై చేయాలనుకుంటే స్వీట్ కార్న్ మంచూరియా బెస్ట్ ఆప్షన్. స్వీట్ కార్న్ మంచూరియా ఇంట్లోనే సులభంగా, కరకరలాడుతూ తయారు చేసుకునే రుచికరమైన ఇండో-చైనీస్ స్టార్టర్. స్వీట్ కార్న్ గింజలను కార్న్ ఫ్లోర్, మైదాతో కోటింగ్ చేసి డీప్ ఫ్రై చేసి, వెల్లుల్లి, సోయా సాస్, చిల్లీ సాస్‌లతో చేసిన మిశ్రమంలో టాస్ చేయడం ద్వారా దీనిని తయారు చేస్తారు. 2026 అసెంబ్లీ ఎన్నికలు - వన్ ఇండియాలో పూర్తి వివరాలు ఇంట్లో తక్కువ సమయంలో, చాలా సులభంగా ఈ స్నాక్ తయారు చేసుకోవచ్చు. సాయంత్రం టీ టైమ్‌కే కాకుండా, చిన్న పార్టీలకు, గెట్ టుగెదర్స్‌కు, పిల్లల టిఫిన్ బాక్స్‌లకు కూడా ఇవి మంచి ఎంపికగా నిలుస్తాయి. అంతే కాకుండా సాధారణ పకోడీలతో పోలిస్తే మొక్కజొన్నలో ఫైబర్ (పీచు పదార్థం) ఎక్కువగా ఉంటుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్స్ కూడా పుష్కలంగా ఉంటాయి. ఈ టేస్టీ రెసిపీ మీకోసం ప్రత్యేకంగా.. కావలసిన పదార్థాలు కార్న్ ఫ్రై కోసం: స్వీట్ కార్న్ గింజలు - 1 కప్పు కార్న్ ఫ్లోర్ - 2 టేబుల్ స్పూన్లు మైదా - 1 టేబుల్ స్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్ - 1 టీస్పూన్ కారం –్వా టీస్పూన్ మిరియాల పొడి –ట టీస్పూన్ ఉప్పు - తగినంత నూనె - డీప్ ఫ్రైకి సరిపడా సాస్ తయారీకి: నూనె - 2 టేబుల్ స్పూన్లు వెల్లుల్లి - 1 టేబుల్ స్పూన్ (సన్నగా తరిగినది) పచ్చిమిర్చి - 2 ఉల్లిపాయ - 1 (చిన్న ముక్కలు) క్యాప్సికం –్వా కప్పు స్ప్రింగ్ ఆనియన్స్ - కొద్దిగా సోయా సాస్ - 1 టేబుల్ స్పూన్ ఖనీలివతీవట ః౧ టొమాటో కెచప్ - 2 టేబుల్ స్పూన్లు చిల్లీ సాస్ - 1 టేబుల్ స్పూన్ వెనిగర్ - 1 టీస్పూన్ చక్కెర - చిటికెడు ఉప్పు - అవసరానికి సరిపడా కార్న్ ఫ్లోర్ స్లర్రీ - 1 టీస్పూన్ కార్న్ ఫ్లోర్ + 3 టేబుల్ స్పూన్లు నీరు తయారీ విధానం.. ముందుగా స్వీట్ కార్న్ గింజలను ఒక బౌల్‌లో వేసుకోవాలి. అందులో కార్న్ ఫ్లోర్, మైదా, అల్లం వెల్లుల్లి పేస్ట్, కారం, మిరియాల పొడి, ఉప్పు వేసి బాగా కలపాలి. చాలా తక్కువ నీరు చల్లి ప్రతి గింజకు పిండి పట్టేలా కలపాలి.



స్టవ్‌పై కడాయి పెట్టి నూనె వేడి చేయాలి. నూనె బాగా కాగాక కార్న్ గింజలను కొద్దికొద్దిగా వేసి గోల్డెన్ బ్రౌన్ కలర్ వచ్చే వరకు డీప్ ఫ్రై చేయాలి. బయటకు తీసి టిష్యూపై వేస్తే అదనపు నూనె తొలగిపోతుంది. మరో పాన్‌లో కొద్దిగా నూనె వేసి వెల్లుల్లి, పచ్చిమిర్చి వేసి వేయించాలి. ఆ తర్వాత ఉల్లిపాయలు, క్యాప్సికం వేసి హై ఫ్లేమ్‌పై 2 నిమిషాలు టాస్ చేయాలి. కూరగాయలు పూర్తిగా మెత్తబడకుండా ఉండాలి. ఇప్పుడు సోయా సాస్, టొమాటో కెచప్, చిల్లీ సాస్, వెనిగర్, చిటికెడు చక్కెర వేసి బాగా కలపాలి. తర్వాత కార్న్ ఫ్లోర్ స్లర్రీ పోసి సాస్ కొద్దిగా చిక్కబడే వరకు ఉడికించాలి. ముందుగా ఫ్రై చేసిన కార్న్ గింజలను సాస్‌లో వేసి బాగా టాస్ చేయాలి. చివరగా స్ప్రింగ్ ఆనియన్స్ చల్లి వేడివేడిగా సర్వ్ చేయాలి. చిట్కాలు.. కార్న్ గింజలను ఫ్రై చేసే ముందు ఫ్రిజ్‌లో 10 నిమిషాలు పెట్టితే మరింత క్రిస్పీగా వస్తాయి. ఎక్కువ నీరు వేయకపోతే కోటింగ్ బాగా పట్టి కరకరలాడుతుంది. పిల్లల కోసం చేస్తే కారం తగ్గించి చీజ్ తురుము చల్లవచ్చు. డ్రై మంచూరియా కావాలంటే సాస్ తక్కువగా వాడాలి. గ్రేవీ స్టైల్ కావాలంటే కొద్దిగా నీరు, అదనంగా కార్న్ ఫ్లోర్ స్లర్రీ కలపాలి. స్పైసీ టేస్ట్ కోసం చివర్లో చిల్లీ ఫ్లేక్స్ లేదా పెప్పర్ పొడి చల్లవచ్చు.

# ఖాళీ కడుపుతో ఉదయం ఈ రసం తాగితే- షుగరు, బీపీ, కిడ్నీలలో రాళ్ల సమస్యలకు చెక్..!!

మారుతున్న జీవనశైలితో కొత్త ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. వీటిని ఎదుర్కోవాలంటే మందుల తో పాటుగా ఆహారంలోనూ మార్పులు అవసరం. ప్రస్తుత కాలంలో వయసుతో సంబంధం లేకుండా బీపీ, షుగరు సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. దీంతో.. ఇలాంటి వారికి కాకరకాయ ఒక గొప్ప సూపర్ ఫుడ్. ఉదయం ఖాళీ కడుపుతో కాకరకాయ రసం తాగడం అలవాటు చేసుకోవటం ద్వారా మధుమేహం, అధిక రక్తపోటు, మూత్రపిండాల్లో రాళ్ల వంటి సమస్యలకు చెక్ పెట్టవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఎలా వినియోగించాలో సూచిస్తున్నారు. 2026 అసెంబ్లీ ఎన్నికలు - వన్ ఇండియాలో పూర్తి వివరాలు కాకరకాయ రసం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారికి ఇది చాలా ప్రయోజనకరం. ఉదయం ఖాళీ కడుపుతో దీనిని తీసుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి.. ఇంకా బరువు తగ్గడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి, జీర్ణక్రియను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లతో నిండిన ఈ రసం చర్మ ఆరోగ్యాన్ని, కాలేయ పనితీరును కూడా మెరుగుపరుస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో బాధపడేవారికి కాకరకాయ ఒక గొప్ప సూపర్ ఫుడ్. చాలా మంది దీనిని ఉడికించిన కూరగాయగా తింటారు. ఉదయం ఖాళీ కడుపుతో కాకరకాయ రసం తాగడం



అలవాటు చేసుకుంటే ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఒక గ్లాసు కాకరకాయ రసంలో విటమిన్ సి, విటమిన్ ఎ, అనేక బి విటమిన్లు ఉంటాయి. అదనంగా యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఆక్సీకరణ ఒత్తిడిని ఎదుర్కోవడానికి సహాయపడతాయి. జీర్ణక్రియ గణనీయంగా మెరుగుపడుతుంది. ఈ రసం సహజ డిటాక్సిఫైగా పనిచేస్తుంది. కాలేయాన్ని శుభ్రపరచడానికి, పైత్య ఉత్పత్తిని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది ఆరోగ్యకరమైన ప్రేగును ప్రోత్సహిస్తుంది. జీర్ణ సమస్యలతో పోరాడుతున్న వారు ఈ జ్యూస్ తాగవచ్చు. నిపుణుల సూచనలు అదే విధంగా కాకరకాయ రసం రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. మధుమేహం ఉన్న వారు ఉదయం కాకరకాయ రసాన్ని చేర్చుకోవడం వల్ల మంచి ఫలితాలను ఇస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి కాకరకాయ రసం మంచి ఆప్షన్. ఈ రసంలో కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది ఆకలిని అణచివేయడానికి సహాయపడుతుంది. ఇంకా చేదు పుచ్చకాయలోని సమ్మేళనాలు జీవక్రియను పెంచుతాయి. కాకరకాయ రసం అంతర్గత ఆరోగ్యానికే కాదు..ఆరోగ్యకరమైన చర్మానికి కూడా ఉపయోగపడుతుంది. దీనిలోని యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు మొటిమలు, ఇతర చర్మ సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. కాకరకాయ రసం గుండె ఆరోగ్యంపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. ఈ రసం కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి, రక్త ప్రసరణను మెరుగుపరచడానికి, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది. కాకరకాయలోని పొటాషియం కంటెంట్ రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది.



# స్పోర్ట్స్ న్యూస్

# ఫ్రాంచైజీ ఓనర్లకు బీసీసీఐ హెచ్చరిక!



ఐపీఎల్ 2026 ఉత్సాహభరితంగా కొనసాగుతోంది. లీగ్ స్టేజ్ దాదాపు ముగింపు దశకు చేరుకుంది. ఈ నేపథ్యంలో ఐపీఎల్ ఫ్రాంచైజీ ఓనర్ల తీరుపై బీసీసీఐ అసంతృప్తి వ్యక్తం చేసింది. బోర్డు జారీ చేసిన నిబంధనలను కొందరు జట్టు యజమానులు ఉల్లంఘిస్తున్నారని గుర్తించింది. ఇకపై రూల్స్ అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసింది. బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా ఇటీవలే ఐపీఎల్ ఫ్రాంచైజీలకు ప్రత్యేక మార్గదర్శకాలు పంపించారు. మ్యాచ్ జరుగుతున్న సమయంలో జట్టు యజమానులు ప్లేయింగ్ ఏరియాలోకి రావొద్దని, ప్లేయర్లు లేదా సపోర్ట్ స్టాఫ్‌తో ప్రత్యక్షంగా మాట్లాడకూడదని స్పష్టం చేశారు. అయితే కొందరు ఓనర్లు ఈ నిబంధనలను పట్టించుకోవడం లేదని బీసీసీఐ గుర్తించింది.'ఐపీఎల్ ఫ్రాంచైజీ ఓనర్లకు ఇప్పటికే వార్నింగ్ ఇచ్చాం. డగౌట్ సమీపంలో యజమానులు తిరుగుతూ కనిపించారు. మరికొందరు మొబైల్ ఫోన్లతో మైదానంలోకి వచ్చి ఫొటోలు కూడా తీశారు. వాటికి సంబంధించిన ఆధారాలు కూడా ఉన్నాయి. పలుమార్లు హెచ్చరించినా వారి తీరులో మార్పు రాలేదు. అందుకే ఇదే రిపీట్ అయితే కఠిన చర్యలు తప్పవు' అని ఐపీఎల్‌కు సంబంధించిన అధికారి వెల్లడించారు.ఇదిలా ఉండగా, ఐపీఎల్ 2026 సీజన్‌లో 'హనీ ట్రాప్' ప్రమాదాలపై కూడా బీసీసీఐ అన్ని ఫ్రాంచైజీలను అప్రమత్తం చేసింది. ఆటగాళ్లు లేదా అధికారులపై లైంగిక వేధింపుల వంటి ఆరోపణలు వచ్చే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించింది. హై ప్రొఫైల్ క్రీడా వాతావరణాల్లో ఇలాంటి ప్రమాదాలు ఎక్కువగా ఉంటాయని, ప్రతి ఫ్రాంచైజీ అప్రమత్తంగా వ్యవహరించాలని దేవజిత్ సైకియా సూచించారు. ఈ నేపథ్యంలో బీసీసీఐ, ఐపీఎల్ ఆపరేషన్స్ సభ్యులతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. ఈ బృందాలు హోటల్ గదుల్లో తనిఖీలు నిర్వహిస్తుంటాయి. అనుమతి లేని వ్యక్తులు.. ఆటగాళ్ల గదుల్లోకి ప్రవేశించినట్లు తేలితే కఠిన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని బీసీసీఐ హెచ్చరించింది.

# ఐసీసీ వన్డే వార్షిక ర్యాంకింగ్స్.. అగ్రస్థానంలోనే టీమిండియా




వన్డే వార్షిక ర్యాంకింగ్స్ జాబితాను ఐసీసీ తాజాగా విడుదల చేసింది. భారత జట్టు 118 రేటింగ్ పాయింట్లతో మరోసారి తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది. ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్ జాబితాలోనూ టీమిండియానే అగ్రస్థానంలో నిలిచిన సంగతి తెలిసిందే. టీ20 ప్రపంచ కప్ 2026 గెలవడంతో పొట్టి ఫార్మాట్‌లోనూ భారత్ పై చేయి సాధించింది. కాగా 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో ఘన విజయం సాధించిన టీమిండియా.. తాజా వన్డే ర్యాంకింగ్స్‌లో తమ ఆధిపత్యాన్ని చాటింది. న్యూజిలాండ్ 113 పాయింట్లతో రెండో స్థానంలో ఉండగా.. 109 పాయింట్లతో ఆస్ట్రేలియా మూడో స్థానంలో కొనసాగుతోంది. అయితే భారత్ కంటే న్యూజిలాండ్ కేవలం 5 పాయింట్ల తేడాతోనే రెండో స్థానంలో ఉండటం విశేషం.అద్భుత ప్రదర్శనలతో వరుస విజయాలు సాధించిన సౌతాఫ్రికా 102 పాయింట్లతో నాలుగో స్థానానికి ఎగబాకింది. ఈ క్రమంలో పాకిస్థాన్(98)ను వెనక్కి నెట్టింది. ఇదిలా ఉంటే, ఇదొక్కటి తప్పించి టాప్ 10 జట్ల జాబితాలో ఎలాంటి మార్పు లేదు. శ్రీలంక(96), అఫ్గానిస్థాన్(93), ఇంగ్లండ్(89), బంగ్లాదేశ్(84), వెస్టిండీస్(74) పాయింట్లతో ఆ తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నాయి. ఐర్లాండ్ 54 పాయింట్లతో 11వ స్థానానికి చేరి జింబాబ్వేను వెనక్కి నెట్టింది. జింబాబ్వే 53 పాయింట్లతో 12వ స్థానానికి పడిపోయింది. మరోవైపు అమెరికా 46 పాయింట్లతో 13వ స్థానానికి ఎగబాకి స్కాట్లాండ్‌ను అధిగమించింది. స్కాట్లాండ్ ప్రస్తుతం 44 పాయింట్లతో 14వ స్థానంలో ఉంది.ఐసీసీ ప్రకటించిన నిబంధనల ప్రకారం 2027 మార్చి 31 నాటికి ఐసీసీ ర్యాంకింగ్స్‌లో టాప్ 8లో నిలిచే జట్లు నేరుగా వన్డే వరల్డ్ కప్ 2027కు అర్హత సాధిస్తాయి. ఆతిథ్య దేశాలైన సౌతాఫ్రికా, జింబాబ్వే ఇప్పటికే టోర్నీకి నేరుగా అర్హత పొందాయి. ఈ నేపథ్యంలో దక్షిణాఫ్రికా టాప్ 8లోనే కొనసాగితే 9వ స్థానంలో ఉన్న మరో జట్టుకు ప్రత్యక్ష అర్హత లభించే అవకాశం ఏర్పడనుంది. దీంతో ప్రస్తుతం 9వ స్థానం కోసం పోటీ ఆసక్తికరంగా మారింది.

# ధోనీ ఇచ్చిన ఆ సలహానే నా ఇన్నింగ్స్‌కు కారణం: ఉర్విల్ పటేల్

ఐపీఎల్ 2026లో భాగంగా ఆదివారం లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. చెన్నై విజయంలో ఉర్విల్ పటేల్ కీలక పాత్ర పోషంచాడు. ఉర్విల్ (65) పూనకం వచ్చినట్లు ఎల్ఎస్‌జీ బౌలర్లపై విరుచుకపడ్డాడు. కేవలం 13 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసి, విజయానికి గట్టి పునాది వేశాడు. తాజాగా తన మెరుపు ఇన్నింగ్స్ కారణం ఏమిటో ఉర్విల్ వెల్లడించాడు.లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో మ్యాచ్‌కు ముందు డ్రెస్సింగ్ రూమ్‌లో ధోనీతో మాట్లాడానని, అతడితో జరిపిన సంభాషణ తనను పునరుత్తేజపరిచిందని ఉర్విల్ పటేల్ చెప్పాడు.'గత మ్యాచుల్లో నేను త్వరగా ఔటైన తర్వాత డ్రెస్సింగ్ రూమ్‌లో 'మహీ భాయ్' పక్కన కూర్చున్నాను. 'భయ్యా.. నాకు మంచి ఆరంభాలు లభిస్తున్నాయి. కానీ, నేను తొందరగా ఔటైపోతున్నాను. నా ఇన్నింగ్స్ ను పెద్ద స్కోర్లుగా మలచడానికి నేనేం చేయాలి?' అని అడిగాను. దానికి ధోనీ నాతో ఒకే ఒక్క విషయం చెప్పారు. 'నీ నైపుణ్యాల పట్ల నాకు ఎలాంటి సందేహమూ లేదు. ఏ సందేహం ఉన్నా అది నీ మనసులోనే ఉంది. కాబట్టి నువ్వే స్పష్టంగా ఆలోచించు. సరైన బంతిని సరైన ప్రదేశాలకు కొట్టడానికి ప్రయత్నించు' అని ధోనీ సలహా ఇచ్చాడని ఉర్విల్ చెప్పాడు.ధోనీ ఇచ్చిన భరోసా తనలోని సందేహాలను తొలగించి, తన సహజమైన దూకుడు బ్యాటింగ్ వెలుగులోకి వచ్చేలా చేసిందని ఉర్విల్ వెల్లడించాడు. తన ధోని పంచుకున్న జ్ఞానానికి ధన్యవాదాలు తెలుపుతానని తెలిపాడు. తన ప్రదర్శనపై సంతోషంగా అనిపించిందని, ధోని కూడా చాలా సంతోషిస్తారని అనుకుంటున్నట్లు ఉర్విల్ అన్నాడు. ఈ హాఫ్ సెంచరీని ఉర్విల్ తన తండ్రికి అంకితం చేశాడు. అర్ధ శతకం పూర్తికాగానే సంబరాలు చేసుకుంటూ తన జేబులో నుంచి ఓ పేపర్ తీశాడు. 'నాన్న ఇది నీ కోసమే..' అని దానిపై ఉంది.గతంలో తన తండ్రి చెప్పిన మాటలను గుర్తు చేసుకుని ఉర్విల్ ఎమోషనల్ అయ్యాడు. 'నువ్వు బ్యాటింగ్ చేస్తున్న తీరు నాకు చాలా నచ్చింది. ఇలాగే ఆడుతూ ఉండు. నువ్వు పరుగులు సాధించినా, సాధించకపోయినా నాకేమీ ఫర్వాలేదు. స్వేచ్ఛగా ఆడు, నీ నుంచి మేము ఏమీ ఆశించడం లేదు.




# బౌలింగ్ కంటే బ్యాటింగే ఇష్టం.. ఆ సిక్సర్‌ను ఎంజాయ్ చేశా..!



పంతొమ్మిదో సీజన్‌లో పర్పుల్ క్యాప్ రేసులో ముందున్న భువనేశ్వర్ కుమార్ బ్యాటుతోనూ వారెవ్వా అనిపించాడు. ఆదివారం ముంబై ఇండియన్స్‌తో హోరాహోరీ మ్యాచ్‌లో ఆఖరి ఓవర్లో కవర్స్ దిశగా సిక్సర్‌తో ఆర్సీబీ విజయంలో కీలకమయ్యాడీ పేసర్. అతడి సిక్సర్‌తో ముంబై ఇంటిదారి పట్టగా బెంగళూరు విజయంతో మురిసింది. మ్యాచ్ అనంతరం ఇదే విషయంపై ప్రశ్నించగా 'అవును సిక్సర్‌ను చాలా ఆస్వాదించాను' అని భువనేశ్వర్ తెలిపాడు.డిఫెండింగ్ ఛాంపియన్‌గా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పంతొమ్మిదో సీజన్‌లో దుమ్ము రేపుతోంది. ఆల్‌రౌండ్ షోతో అదరగొడుతున్న ఆదివారం ఉత్కంఠ పోరులో ముంబైపై విజయంతో టేబుల్ టాపర్‌గా నిలిచింది. ఆఖరి ఓవర్ థ్రిల్లర్‌లో భువనేశ్వర్ సిక్సర్‌తో మ్యాచ్‌ను ముంబై నుంచి లాగేసుకున్నాడు. సంచలన బౌలింగ్ ప్రదర్శనతోనే వార్తల్లో నిలుస్తున్న ఈ సీనియర్ పేసర్ ఈసారి బ్యాట్‌తోనూ జట్టును గెలిపించాడు.బంతితో నాలుగు వికెట్లు కూడా తీసినందుకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికైన భువి మాట్లాడుతూ.. 'నేను చాలాసార్లు బాగా బౌలింగ్ చేశాను. కొన్ని వికెట్లు తీశాను కూడా. నాకు బౌలింగ్ కంటే బ్యాటింగ్ చేయడం చాలా ఇష్టం. నిజంగా నేను ఆ సిక్సర్‌ను చాలా ఎంజాయ్ చేశాను' అని తెలిపాడు. ఫ్రాంచైజీ, హెడ్‌కోచ్, కెప్టెన్‌లు తనపై నమ్మకం ఉంచారని.. స్వేచ్ఛగా ఉండేందుకు అనుమతించడం కారణంగానే తాను గొప్పగా రాణిస్తున్నానని ఈ వెటరన్ చెప్పాడు. నేను విజయవంతమవ్వడంలో ఫిజియో, ట్రైనర్‌ల కృషి కూడా ఉందని భువి పేర్కొన్నాడు. ఇప్పటివరకూ 11 మ్యాచుల్లో 15.29 సగటుతో భువి 21 వికెట్లు పడగొట్టాడు.రాయ్‌పూర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ముంబైని 166కే కట్టడి చేసిన ఆర్సీబీ స్వల్ప ఛేదనలో తడబడింది. టాపార్డర్ విఫలమైనా.. ఆల్‌రౌండర్ కృనాల్ పాండ్యా(73) మెరుపులతో కోలుకున్న బెంగళూరును ఆఖర్లో ముంబై బౌలర్లు వణికించారు. మ్యాచ్ చేజారుతున్న వేళ ఆపద్బాంధవుడిలా అవతరించాడు భువనేశ్వర్.చివరి ఓవర్లో రొమారియో షెపర్డ్ ఔటయ్యాక 15 రన్స్ అవసరమైన వేళ.. రాజ్ బవ వైడ్, నో బాల్ వేయగా నాలుగో బంతిని కవర్స్ దిశగా భువి స్టాండ్స్‌లోకి పంపాడు. ఆ సిక్సర్‌తో ముంబై ఆశలు ఆవిరవ్వగా.. ఐదో బంతికి సింగిల్, ఆరో బంతికి రెండు పరుగులు రాగా బెంగళూరు 8 వికెట్ల తేడాతో గెలుపొందింది.


# ఐపీఎల్ ఫైనల్స్: అహ్మదాబాద్ స్టేడియానికే ఎందుకింత ప్రాధాన్యం?

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 కీలక దశకు చేరుకుంది. లీగ్ స్టేజ్‌లో మరో 16 మ్యాచ్‌లు మాత్రమే మిగిలి ఉన్నాయి. అయితే ఇటీవల బీసీసీఐ ఈ సీజన్‌కు సంబంధించిన ప్లే ఆఫ్స్, ఫైనల్ మ్యాచ్ వేదికల షెడ్యూల్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. అందులో అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం ఫైనల్ పోరుకు కేటాయించడంతో క్రికెట్ అభిమానుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఐపీఎల్ విజేత జట్టు తదుపరి సీజన్ ఫైనల్‌కు ఆతిథ్యం ఇచ్చే ఆనవాయితీ ఉంది. దాని ప్రకారం, ఈ సీజన్ ఫైనల్.. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరగాలి. కానీ బీసీసీఐ బెంగళూరును కాదని అహ్మదాబాద్‌కే ప్రాధాన్యం ఇచ్చింది. అయితే గత ఐదేళ్లలో నరేంద్ర మోదీ స్టేడియంలో ఫైనల్ మ్యాచ్ జరగడం ఇది నాలుగోసారి. దీంతో అహ్మదాబాద్ స్టేడియానికే ఎందుకింత ప్రాధాన్యం ఇస్తున్నారనే చర్చ మొదలైంది.2022, 2023, 2025, 2026.. గత ఐదేళ్లలో నాలుగుసార్లు అహ్మదాబాద్ స్టేడియం ఐపీఎల్ ఫైనల్‌కు వేదికైంది. 2024లో కోల్‌కతా నైట్ రైడర్స్ టైటిల్ సాధించింది. దీంతో 2025 ఫైనల్‌కు కేకేఆర్ హోం గ్రౌండ్ ఈడెన్ గార్డెన్స్ వేదిక కావాల్సి ఉంది. అయితే అక్కడ వర్షం పడే సూచనలు ఉన్నాయనే కారణాలు చూపుతూ అనూహ్యంగా కోల్‌కతా నుంచి అహ్మదాబాద్‌కు బీసీసీఐ ఫైనల్ వేదికను మార్చింది. బీసీసీఐ నిర్ణయం అప్పుడు కూడా తీవ్ర విమర్శలకు దారితీసింది. ఆసక్తికరంగా ఫైనల్ మ్యాచ్ రోజు కోల్‌కతాలో వర్షం పడలేదు. దీంతో ఆ అంశం మరింత చర్చనీయాంశమైంది.ఐపీఎల్ 2026 ఫైనల్ వేదికగా బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం ఉండాల్సింది. బెంగళూరుకు ఫైనల్ ఇవ్వకపోవడానికి టికెట్ల వివాదమే కారణమని బీసీసీఐ స్పష్టం చేసింది. కర్ణాటక రాష్ట్ర రాజకీయ నాయకులు భారీగా ఉచిత టికెట్లు కోరడం, ఇప్పటికే ఉన్న కోటాతో కలిపి సాధారణ అభిమానులకు టికెట్లు తగ్గిపోవడం బోర్డును అసహనానికి గురి చేసింది. దీంతో బీసీసీఐ ఈ కఠిన నిర్ణయం తీసుకుంది.ఇక అహ్మదాబాద్‌కు వరుసగా ఫైనల్ వేదికను కేటాయించడానికి ప్రధాన కారణాల్లో స్టేడియం సామర్థ్యం కూడా ఒకటి. లక్షకు పైగా ప్రేక్షకులు కూర్చొనే సామర్థ్యంతో ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియంగా దీనికి పేరుంది. ఈ వేదికలో భారీ సంఖ్యలో టికెట్లు విక్రయించొచ్చు. టీవీ ప్రసారాల్లో కూడా ఈ స్టేడియం మరింత గ్రాండ్‌గా కనిపిస్తుందని బీసీసీఐ వర్గాలు భావిస్తున్నాయి. ఇదిలా ఉంటే, అభిమానులు మాత్రం బీసీసీఐ నిర్ణయంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. వాంఖడే, చిన్నస్వామి, ఈడెన్ గార్డెన్స్ వంటి చారిత్రక స్టేడియాలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతున్నారు. ప్రతి నగరానికి ఐపీఎల్ ఫైనల్ ఆతిథ్యం దక్కాలని అభిప్రాయపడుతున్నారు.



# భువీని భారత జట్టులోకి తీసుకురావాలి: రవిచంద్రన్ అశ్విన్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026లో ఆర్సీబీ స్టార్ పేసర్ భువనేశ్వర్ కుమార్ అద్భుత ప్రదర్శనలు చేస్తున్నాడు. ఇప్పటి వరకు 11 మ్యాచ్‌లు ఆడి 21 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. పవర్ ప్లేలో, డెత్ ఓవర్లలో కీలకమైన వికెట్లు పడగొట్టి జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆదివారం ముంబై ఇండియన్స్‌పై ఆర్సీబీ 2 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భువీ నాలుగు వికెట్లతో చెలరేగాడు. ఛేజింగ్‌లో దాదాపు ఓటమి ఖాయమనుకున్న ధశలో భారీ సిక్సర్ బాది జట్టు విజయ సమీకరణాన్ని తేలిక చేశాడు. అటు బంతితోనే కాకుండా బ్యాట్‌తోనూ అదరగొడుతున్నాడు. అయితే భువీ చాలాకాలంగా అన్ని ఫార్మాట్లలో టీమిండియాకు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో భువీని తిరిగి భారత జట్టులోకి తీసుకోవాలని టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్, మాజీ చీఫ్ సెలక్టర్ క్రిష్ణమాచారి శ్రీకాంత్ డిమాండ్ చేశారు.'ఇది భువనేశ్వర్ కుమార్ రోజు. ఇది అతడి టోర్నమెంట్. ముంబైతో మ్యాచ్‌లో నాలుగు వికెట్లు పడగొట్టి.. కీలక దశలో ఓ సిక్సర్ కూడా బాదాడు. భువీ రాణిస్తున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. ఫిట్‌నెస్‌ను కాపాడుకోవడానికి చాలా కష్టపడ్డాడు. అందుబాటులో ఉన్న ప్రతిసారీ దేశవాళీ క్రికెట్‌లో టీ20 మ్యాచ్‌లు ఆడాడు. ఎక్స్‌లో చఃతీతినిణఃజీఇఎఃష్ట్రబీలతి అని ఎప్పుడెప్పుడు ట్రెండింగ్ అవుతుందా.. అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. టీమిండియాలో చోటు కోసం అతడిని పరిగణనలోకి తీసుకుంటే బాగుంటుంది. కొత్త బంతితో పవర్ ప్లేలో వికెట్లు తీస్తాడు. డెత్ ఓవర్లలోనూ నిలకడగా బౌలింగ్ చేస్తాడు. అవసరమైతే, అతడు ఒత్తిడిలో కూడా సిక్స్ కొట్టగలడు' అని అశ్విన్ వివరించాడు.'ముంబైతో మ్యాచ్‌లో భువనేశ్వర్ కుమార్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. పాత భువీని తలపించే ప్రదర్శన అది. అతడు రెండో ఓవర్‌లోనే మ్యాచ్‌ను ముగించేశాడు.





# సినిమా





## శరవేగంగా ఇరుముడి చిత్ర నిర్మాణం





మాస్ మహారాజ రవితేజ హీరోగా తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం ఇరుముడి ప్రస్తుతం టాలీవుడ్‌లో మంచి హైప్‌ను క్రియేట్ చేస్తోంది. దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కిస్తున్న ఈ సినిమా మొదటి అనౌన్స్‌మెంట్ నుంచే ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తిని రేకెత్తించింది. ముఖ్యంగా డివోషనల్ టచ్‌తో పాటు ఎమోషనల్ డ్రామాను కలగలిపిన కథాంశంతో ఈ సినిమా రాబోతుండటంతో అభిమానుల్లో అంచనాలు భారీగా పెరిగాయి. ఈ చిత్రంలో ప్రియా భవాని శంకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, రవితేజ గత చిత్రాలకు భిన్నంగా ఓ పవర్‌ఫుల్ మరియు భావోద్వేగభరిత పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. మాస్ ఎలిమెంట్స్‌తో పాటు బలమైన భావోద్వేగాలు కూడా సినిమాలో ప్రధాన ఆకర్షణగా ఉండబోతున్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతుండగా, తాజాగా లభించిన సమాచారం ప్రకారం చిత్రీకరణ దాదాపు చివరి దశకు చేరుకుందని తెలుస్తోంది. ఇంకా సుమారు నెల రోజుల షూటింగ్ మాత్రమే మిగిలి ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. దీంతో మేకర్స్ ప్రస్తుతం ఫుల్ స్వింగ్‌లో పనులు పూర్తి చేసే దిశగా ముందుకెళు_న్నారని తెలుస్తోంది. ఈ చిత్రానికి సంగీతాన్ని జీవి ప్రకాష్ కుమార్ అందిస్తున్నారు. ఇప్పటికే పలువురు భిన్నమైన ప్రాజెక్టులతో తన మార్క్ చూపించిన జీవి ప్రకాష్.. 'ఇరుముడి' కోసం కూడా ప్రత్యేకమైన మ్యూజిక్ వర్క్ చేస్తున్నారని సమాచారం. ముఖ్యంగా ఈ సినిమా కాన్సెప్ట్ పట్ల ఆయనే ఎంతో ఎ÷–జగైటెడ్‌గా ఉన్నారని టాలీవుడ్ సర్కిల్స్‌లో చర్చ నడుస్తోంది. భారీ నిర్మాణ విలువలతో మైత్రి మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మిస్తోంది. ఇటీవల వరుస విజయాలతో టాప్ ప్రొడక్షన్ హౌస్‌గా నిలిచిన మైత్రి సంస్థ.. 'ఇరుముడి'ని కూడా అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. రవితేజ కెరీర్‌లో ఈ సినిమా ఒక ప్రత్యేకమైన మైలురాయిగా నిలిచే అవకాశాలు ఉన్నాయని అభిమానులు భావిస్తున్నారు. యాక్షన్, భక్తి, ఎమోషన్‌ల మేళవింపుతో రూపొందుతున్న ఈ చిత్రం విడుదలకు ముందే మంచి బజ్ సంపాదించుకోవడం విశేషం. అన్ని పనులు పూర్తి చేసిన తర్వాత ఈ సినిమాను అతి త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.





## విజయ్ బర్త్‌డే..రణబాలి నుంచి గ్లింప్స్ విడుదల








టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు 'రణబాలి' చిత్ర బృందం అదిరిపోయే కానుకను అందించింది. విజయ్‌కి బర్త్‌డే విషెస్ తెలుపుతూ.. తాజాగా ఈ సినిమా నుంచి కొత్త గ్లింప్స్‌ను పంచుకుంది చిత్రయూనిట్. టాక్సీవాలా వంటి ఘనవిజయం తర్వాత విజయ్ దేవరకొండ, దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ భారీ చిత్రంపై ఇప్పటికే ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. 19వ శతాబ్దపు రాయలసీమ నేపథ్యంలో జరిగిన యథార్థ సంఘటనల ఆధారంగా ఈ హిస్టారికల్ యాక్షన్ డ్రామాను తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో విజయ్ సరసన రష్మిక మందన్న 'జయమ్మ' అనే శక్తివంతమైన పాత్రలో నటిస్తుండగా, వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తున్న హ్యాట్రిక్ చిత్రం కావడంతో ఫ్యాన్స్‌లో క్రేజ్ రెట్టింపు అయింది. ఈ చిత్రంలో మరో ప్రధాన ఆకర్షణ ఏమిటంటే, 'ది మమ్మీ' చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన హాలీవుడ్ నటుడు ఆర్నాల్డ్ వోస్లూ, సర్ థియోడర్ హెక్టర్ అనే బ్రిటిష్ అధికారిగా విలన్ పాత్రలో నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ మరియు టి-సిరీస్ సంస్థలు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ సినిమాకు అజయ్-అతుల్ సంగీతాన్ని అందిస్తుండగా, నీరవ్ షా సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ చిత్రం సెప్టెంబర్ 11న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాబోతుంది.

## రౌడీ జనార్ధన్ నుంచి ప్రత్యేక పోస్టర్ విడుదల




టాలీవుడ్ అగ్ర కథానాయకుడు విజయ్ దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు చిత్ర యూనిట్ అదిరిపోయే కానుక అందించింది. యువ దర్శకుడు రవికిరణ్ కోల దర్శకత్వంలో విజయ్ నటిస్తున్న తాజా చిత్రం 'రౌడీ జనార్ధన్. వరుస సినిమాలతో, విభిన్నమైన కథలతో ప్రేక్షకుల ముందుకువస్తున్నారు నటుడు విజయ్ దేవరకొండ. ప్రస్తుతం రవికిరణ్ కోలా దర్శకత్వంలో ఆయన నటిస్తోన్న చిత్రం 'రౌడీ జనార్ధన్'. విజయ్ పుట్టినరోజు సందర్భంగా టీమ్ ప్రత్యేక పోస్టర్ పంచుకుంది. ఇప్పటివరకూ విజయ్ సీరియస్ లుక్‌లో ఉన్న ఫొటోలు పంచుకున్న చిత్రబృందం తాజాగా ఓ లవ్లీ పోస్టర్‌ను షేర్ చేసింది. 'ప్రపంచంతో పోరాడతాడు.. ప్రేమకు లొంగిపోతాడు' అంటూ విజయ్‌కు విషెస్ తెలిపింది. ఇందులో విజయ్‌కు జోడీగా కీర్తి సురేశ్ కనిపించనున్నారు. దిల్‌రాజు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇటీవల ఆయన ఇందులో విజయ్ పాత్ర గురించి కొన్ని విషయాలు పంచుకున్నారు. 'విజయ్ దేవరకొండ ఇప్పటివరకు విభిన్నమైన సినిమాలు చేస్తూ వచ్చాడు. కానీ, ఇలాంటి పూర్తిస్థాయి మాస్ పాత్ర ఇంతవరకు చేయలేదు. తొలిసారి ఈ సినిమాలో తనతో తూర్పుగోదావరి యాసలో మాట్లాడిస్తున్నాం. ఈ కథ విన్నప్పుడే నాకు చాలా వినూత్నంగా అనిపించింది. 80వ దశకం నేపథ్యంలోని ప్రపంచాన్ని మా సాంకేతిక నిపుణులంతా అద్భుతంగా పునఃసృష్టించారు' అని తెలిపారు. ఈ సినిమా నుంచి మేకర్స్ ఒక పవర్‌ఫుల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో విజయ్ ఇంటెన్స్ లుక్ అందరినీ ఆకట్టుకుంటోంది. అతడి గుండెపై హీరోయిన్ కాలుపెట్టగా.. ప్రపంచంతో పోరాడే మొండివాడు.. కానీ ప్రేమకు మాత్రమే తలవంచుతాడు అంటూ ఈ పోస్టర్‌కి క్యాప్షన్ ఇచ్చారు. కీర్తి సురేష్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు.




## రావు బహద్దూర్ మూవీ విడుదల వాయిదా

వెర్సటైల్ నటుడు సత్యదేవ్, విలక్షణ దర్శకుడు వెంకటేష్ మహా కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ సైకలాజికల్ డ్రామా 'రావు బహదూర్' విడుదల తేదీ మరోసారి మారింది. ఈ చిత్రాన్ని తొలుత జూన్ 5న విడుదల చేయాలని చిత్ర బృందం భావించినప్పటికీ, జూన్ 4న రామ్ చరణ్ నటిస్తున్న భారీ చిత్రం 'పెద్ది' విడుదల కానున్న నేపథ్యంలో బాక్సాఫీస్ వద్ద క్లాష్‌ను తప్పించడానికి మేకర్స్ వెనక్కి తగ్గారు. తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రం జూలై 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. సూపర్ స్టార్ మహేష్ బాబు తన సొంత బ్యానర్ 'జీఎంబీ ఎంటర్‌టైన్‌మెంట్' ద్వారా సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని 'కేరాఫ్ కంచరపాలెం' ఫేమ్ వెంకటేష్ మహా దర్శకత్వంతో పాటు కథ, స్క్రీన్‌ప్లే మరియు ఎడిటింగ్ బాధ్యతలను కూడా స్వయంగా నిర్వహిస్తున్నారు. సత్యదేవ్ సరసన దీపా థామస్ కథానాయికగా నటిస్తుండగా, వికాస్ ముప్పాల, బాల పరాశర్, ఆనంద్ భారతి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఒక పురాతన రాజవంశం, వారసత్వం మరియు రహస్యాల చుట్టూ తిరిగే గ్రిప్పింగ్ సైకలాజికల్ థ్రిల్లర్‌గా రూపొందిన సత్యదేవ్ పవర్ ఫుల్ ఎల్డర్లీ లుక్‌లో కనిపించబోతున్నారు.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**